విజయ స్టోర్
58, టంకసాలవీధి, మద్రాసు-3
మేము అల్యూమినియము, ఎనామిల్ పాత్ర సామగ్రి అన్ని రకములలో శ్రేష్ఠమైనవి. లోపలగాను, చిల్లరగాను, సరసమైన ధరలకు నష్టము చేయగలమని ప్రకటింప మిక్కిలి సంతసించుచున్నాము. ఒక్కసారి తప్పక రండి.

Regd. No. M. 1118

సంపుటం 47 సంచిక 105

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

శుక్రవారం 15-7-1960 xxx THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

కె.వి.రావుగారి ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
పెంట్రుకలమురాలనీయదు
తలబాధలనువివారించును

ఆంధ్రప్రదేశ్‌లో యథాప్రకారం మనిఆర్డర్లు, రిజిస్టర్లు బట్వాడా

సమ్మె నీలసించినందున తెరచి వుంచిన పోస్టాఫీసుల్లో సాధారణం

పోస్టుమాస్టర్ జనరల్ ఉత్తర్వు

హైదరాబాదు, జులై 14:— ఆంధ్రప్రదేశ్ తపాలా సర్కిల్‌లో సమ్మె పరిస్థితి మెరుగుపడినందున, తెరిచివుంచిన అన్ని తపాలా ఆఫీసులలోను మనిఆర్డర్లతోసహా రికార్డు వ్రాయవలసిన అన్ని తపాలావస్తువులు ఆంధ్ర సర్కిల్ లోని తపాలా ఆఫీసుల చిరునామాలతో ఉన్నప్పుడు స్వీకరించి బట్వాడాచేయాలని ఆంధ్ర సర్కిల్ పోస్టుమాసర్ జనరల్ నేడు ఉత్తరువులు జారీ చేశారు.

తపాలా ఉద్యోగుల సమ్మె పరిస్థితి క్రొత్తరోజుకంటె రెండవరోజున మెరుగుపడినందున ఈ ఉత్తరువును జారీ చేసినట్టు ఆయన నేడొక పత్రికా ప్రకటన చేశారు. ఆంధ్ర తపాలా సర్కిల్‌లో డివిజనులవారీగా పరిస్థితి ఇలా వుంది:

శ్రీకాకుళం డివిజనులో అన్ని తపాలా ఆఫీసులు, టెలిగ్రాఫ్ ఆఫీసులు, టెలిఫోన్ ఎక్స్ఛేంజీలు, సబ్-పోస్టాఫీసులు (గ్రామాలలోని శాఖాసబ్-పోస్టాఫీసులుమినహా) పనిచేస్తున్నాయి.

అనంతపురంలో బ్రాంచి యూనియన్ సమ్మెను విరమించాయి. అన్ని తరగతుల సిబ్బంది పూర్తిగా పని సాగిస్తున్నారు.

కర్నూలు, గోదావరి జిల్లాలు తీరాలు నుంచి సర్వీసులు మామూలుగా నిర్వహింప జేసినందుకు అభినందిస్తూ తంతి వచ్చింది.

నిన్నటినుంచి హైదరాబాదు నగరంలో 18 తపాలా ఆఫీసులు, తెరిచి వుంచారు. బెగంపేట విమానాశ్రయంలోని పార్టింగ్ ఆఫీసుకూడా పనిచేస్తున్నది. సమ్మె చేసినవారిలో కొందరు నిన్న పనిలోకి వచ్చారు. మిగతావారు కూడా రాగలరని భావిస్తున్నారు.

పరిపాలనా శాఖలనుంచి అధికారులను రప్పించి తపాలా ఆఫీసుల నిర్వహణకు హెచ్చు సిబ్బంది నియమించారు. ప్రజలకు మేలైన సహాయపు ఏర్పాట్లు చేశారు.

క్రొత్తగా పనిలోకివస్తున్న సిబ్బందిలో కొత్తకాయి హెచ్చుగా కలదని, అన్ని ప్రాంతాలలోకంటె ముందుగా ఆంధ్రప్రదేశ్‌లో తంతి-తపాలా సర్వీసులు మామూలుగా నడిపించాలనే దృఢ సంకల్పంలో వారు వున్నారనికూడా ఈ పత్రికా ప్రకటనలో వివరణ జరిగింది. సమ్మె కాలంలో మూసివేసిన మిగిలిన సబ్-ఆఫీసులలో పనికూడా త్వరలోనే మామూలుగా ప్రారంభం కాగలదని భావిస్తున్నారు.

సందర్భంలో అక్కౌంటెంట్ జనరల్ కార్యాలయం, వాతావరణ పరిశోధన శాఖ కార్యాలయం, టంకశాల, కేంద్ర జలవిద్యుచ్ఛక్తిశాఖ, సెంట్రల్ ఎక్సైజ్ ఆదాయంపన్ను శాఖల ఉద్యోగులు సమ్మె విరమించుకోవటం గమనార్హం. వాల్తేరులోని ఎం. ఇ. ఎస్. ఉద్యోగుల పంథాంకూడా సమ్మె నోటీసును ఉపసంహరించుకున్నది.

ఇకపోతే ఇప్పుడు ప్రధానంగా సమ్మె చేస్తున్నవారు రైల్వే, తంతి తపాలాశాఖల ఉద్యోగులు మాత్రమేనని ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

రైల్వేలకు సంబంధించినంతవరకు, సికింద్రాబాదు డివిజనల్ కార్యాలయంలోను, లోకోషెడ్ వర్క్‌షాప్, డి. ఎస్. కార్యాలయం మొదలైన వాటిలోను సమ్మె కేంద్రీకృతం అయింది. ఈ కార్యాలయాలలోకూడా మొదటిరోజుకంటే ఇప్పుడు కొద్దిగా ఎక్కువ మంది హాజరవుతున్నారు.

డోర్నకల్, విజయవాడ, వాల్తేరు పట్టణాలలోకూడా కొద్దిమంది రైల్వే ఉద్యోగులు సమ్మె చేస్తున్నారుగాని, రైళ్లు సకాలంలోనే రాకపోకలు సాగిస్తున్నాయి.

తంతి,తపాలాశాఖఉద్యోగులుకూడా పెక్కుచోట్ల సమ్మె విరమించుకుంటున్నారని ప్రభుత్వ ప్రతినిధి నల్లడించారు. గుంటూరు, తెనాలి, నెల్లూరు, చిత్తూరు పట్టణాలలోను, తదితరచోట్ల, ఇట్లాగే జరిగింది. తంతితపాలాశాఖ అధికారులు సమ్మెకుపూర్వం మంచి జాగ్రత్తగా మూసివేసిన కొన్ని తపాలా కార్యాలయాలను, మళ్ళీ తెరవాలని

(4 వ పేజీ చూడుము)

సానుభూతి సమ్మె

విజయవాడలో రిక్షాలు బంద్

విజయవాడ, జులై 14 :— కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెపట్ల సానుభూతి వెల్లడించే సమితం, కార్మిక సంఘాలన్నీ ఈ వేళ సమ్మె చేయాలన్న విజ్ఞప్తిని ఈ పట్టణంలో బహుకొద్ది సంఘాలుమాత్రమే పాటించాయి.

ఈ ఉదయం పట్టణంలోని 1300 రిక్షాలు తిరగటం మానుకున్నాయి. పురపాలక సంఘం తాలూకు తోటిపనివారు పనిలోకి వెళ్ళలేదు. మిగతా పనులన్నీ మామూలుగానే జరిగిపోయాయి.

గతరాత్రి ఐదుగురు టెలిఫోన్ ఆపరేటర్లు, ఇద్దరు లైన్‌మెన్, ఒక మెకానిక్ పోలీసులు వెంటరాగా పనిచేయడానికి వచ్చారు. తంతి తపాలాకార్యాలయాలు పూర్తిసిబ్బందితో పనిచేస్తున్నాయి.

బకింగ్‌హాంపేట తపాలా కార్యాలయం నుంచి ఇళ్ళకువెళ్ళి ఉత్తరాలు బట్వాడా చేసేపని రేపటినుంచి ప్రారంభం కాగలదని తంతి తపాలాశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ ఎ. కె. నరసింహారావు తెల్పారు. పెద్ద తపాలా కార్యాలయం ప్రాంతంలోని ఇళ్లకు ఉత్తరాలు బట్వాడా చేయటం 12 వ తేదీ మధ్యాహ్నమే ప్రారంభమైనది. జిల్లాలోని 26 సబ్-ఆఫీసులకు నేడు బస్సులమీద మెయిల్ సంచులు పంపబడినవి.

రాష్ట్రంలో సమ్మెస్థితి

సోమవారం రాత్రి ప్రారంభమైన కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె మామూలుగా జంటనగరాలలో మామూలు పరిస్థితులకు తీవ్రమైనదబ్బ ఏమీ తిసుతలేదు.

పెద్దగొడవలేవీ జరగలేదు. గతరాత్రి పొద్దుపోయేవరకు జంటనగరాలలో మొత్తం 102 మంది, జిల్లాలలో 215 మంది అరెస్టుచేయబడ్డారు. రైళ్ళ రాకపోకలకు అంతరాయం కలుగలేదు.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెలన్నీ సమ్మెలో పాల్గొనటం లేదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు. లోగడ సమ్మెనోటీసులు ఇచ్చినవారుకూడా, ప్రజలపానుభూతిలేదని గుర్తించి వాటిని ఉపసంహరించుకున్నారు. ఈ

హామర్ షెల్డ్ చర్చ

అక్రా, జులై 13 : కాంగో ప్రభుత్వం కోరికపై కాంగోకు సేనలుపంపడం గూర్చిఘనా ప్రధాని డాక్టర్ న్క్రుమా నేడు సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ హామర్ షెల్డ్‌తో టెలిఫోన్‌లో సంభాషించారు.

దేశద్రోహిగా బయర్ విచారణ

టర్కీ మాజీ అధ్యక్షుడు

అంకారా, జూలై 13: టర్కీ మాజీ అధ్యక్షుడు శ్రీ బయర్‌ను దేశద్రోహి క్రింద విచారణకు నిల్పడానికి ప్రభుత్వం నిశ్చయించింది. పూర్వం దేశాధ్యక్షుడుగా పనిచేసిన వానిని విచారించే అధికారం పార్లమెంటుకు మాత్రమే వుండేది. ఇప్పుడు ఆ ఏర్పాటును సవరించారు. హైకోర్టులో యీ విచారణ జరిగే అవకాశం యీ మార్పువల్ల కలుగుతున్నది.

దేశద్రోహికి మరణ శిక్షను విధించవచ్చునని, టర్కీ పీనల్ కోడు చెబుతున్నది. మెండారిస్ ప్రభుత్వ సభ్యులను గూడా త్వరలోనే విచారిస్తారు. ఈ విచారణలు బహిరంగంగా సాగుతాయి.

కిషికి కత్తిపోట్లు

టోకియో, జులై 14 — జపాన్ ప్రధాని శ్రీ నొబుసుకె కిషీని టైసుకే అరాకీ అనే వ్యక్తి నేడు కత్తితో పొడిచాడు. క్షతగాత్రుని వెంటనే ఆసుపత్రిలో చేర్చారు. దుండగుని వెంటనే అరెస్టుచేశారు.

కిషీకి ప్రమాదకరమైన గాయాలు తగు లేదని తెలుస్తున్నది.

కాంగోనుంచి బెల్జియం సేనలు వైదొలగాలి

భద్రతామండలి ఆదేశం

ఐక్యరాజ్యసమితి, న్యూయార్క్, జులై 14: కాంగో రిపబ్లిక్ నుంచి సైన్యాలను ఉపసంహరించవలసిందిగా బెల్జియమ్‌ను భద్రతామండలి నేడు ఆదేశించింది. ఈ మధ్యనే బెల్జియమ్ నుంచి దాస్యవిముక్తి పొందిన కాంగోకు సైనిక సహాయం పంపడానికి ఏకగ్రీవంగా తీర్మానించింది కూడ.

కాంగోలోక్లిష్ట పరిస్థితిపై 7 గంటల సేపు చర్చ పిమ్మట భద్రతా మండలిపై తీర్మానం చేసింది.

తీర్మానానికి అనుకూలంగా 8 ఓట్లు రాగా, ప్రతికూలంగా ఒక్క ఓటుపడలేదు. ముగ్గురు తటస్థంగా వున్నారు.

సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ హామర్ షెల్డ్ ప్రసంగిస్తూ కాంగోలో బెల్జియమ్ సేనలు ఉండడం ఉద్రిక్తతకు కారణమన్నారు.

జులై 14 న

ఏమో జరుగుతుందని మరేమో చేసిన ఘనులు

ఏథెన్స్, జులై 13: జులై 14 సాయంత్రం ప్రపంచప్రళయంజరుగుతుందని ఇటాలియన్ "దైవజ్ఞులు" లోగడ చెప్పినమాటలకు విలువఇచ్చిన లెఫ్కారా (ఉత్తర గ్రీసు) గ్రామస్థులలో కొందరు నేడు కడపటి ప్రార్థనలు చెయ్యగా, మరికొందరు "చేసిన పాపాలం"టూ ఏకరువుపెట్టి క్షమాపణ కోరగా, ఇంకొందరు మరణవాఙ్మూలాలు, విల్లులూ వ్రాసి శోకాలు లంకించుకొన్నారు.

చర్చీలోని ఏసుప్రభువు విగ్రహం ఉండవలసినచోట ఉండక మరొకచోట కనిపించేసరికి, "ఇంకేముంది, పృథ్వి వినాశం ప్రారంభమైంద"ని గుండెలు బాదుకొన్నారు. ఇంతేలో క్రైస్తవమతాధికారి, పోలీసు అధికారి వచ్చి ఒక దుండగీడు చేసినపని అది అని చెప్పేసరికి వారికి కొద్ది ఉపశమనం కలిగింది.

దేశం మొత్తంమీద 3500 మంది అరెస్టు

20 లక్షల ఉద్యోగులలో బహుకొద్దిమందే సమ్మెలో పాల్గొంటున్నట్లు అంచనా

న్యూఢిల్లీ, జులై 13 దేశవ్యాప్తంగా నిర్వహింపబడుతున్న కేంద్రప్రభుత్వోద్యోగుల సమ్మె అశాస్త్రీయంగా ప్రకటింపబడిన సందర్భంలో 25గురు సమ్మె నాయకులతో సహా మొత్తం 3500 మంది కేంద్ర సిబ్బంది అరెస్టుకావించబడినట్లు అనధికార వార్తలవల్ల తెలుస్తున్నది.

సమ్మెలో పాల్గొనాలిందిగా ఆదేశింపబడినవారి సంఖ్య 20 లక్షలు వున్నా ఎంతమంది సమ్మెలో పాల్గొంటున్నారో ఎంతమందిపాల్గొనటంలేదో ఖచ్చితంగా తెలియటంలేదు కాని చాల కొద్దిమంది మాత్రమే వాస్తవంగా సమ్మె చేస్తున్నట్లు తెలుస్తున్నది.

ఢిల్లీ నగరంలో పనిలోనికి రానివారి సంఖ్య 8 శాతం మాత్రమేనని అధికారవార్తలు ప్రకటించాయి. దేశంలోని పశ్చిమ ప్రాంతంలోనూ కలకత్తా బొంబాయిలలోనూ పరిస్థితి ఆందోళనకరంగా వుందని వార్తలందుతున్నాయి. కలకత్తాలో భాలా రైళ్ళు ఆగిపోయాయనీ అధికారులు సాయుధ దళాల సహకారంతో సివారు రైళ్ళను నడప ప్రయత్నిస్తున్నారనీ తెలుస్తున్నది. అహమ్మదాబాదులో రైళ్ళను నడపటంలో సహాయపడటం కోరక అధికారులు ప్రాంతీయ సైన్యంలోని మూడువందల మందిని అహమ్మదాబాద్‌కు పంపారని తెలుస్తున్నది. కేంద్ర ఉద్యోగుల సమ్మెకు సానుభూతి లాంఛనంగా యివాళా రేపూ సమ్మె చేస్తామని బెదిరించిన కేంద్ర సెక్రటేరియట్ గుమాస్తాలు తమ ప్రయత్నాన్ని విరమించుకున్నారు.

ఉద్యోగులను సమ్మెకు ప్రోత్సహించారనే కారణంగా జయపూర్ జడ్జీ 13 మందికి ఒక సంవత్సరం జైలుశిక్షా 500 రూపాయిల జరిమానా విధించారు.

బొంబాయిలో సాయుధ రక్షకులు రైలుబండ్లకు కాపలాకాస్తున్నారు. తమ విధినిర్వహణలోవున్న రైల్వే పనివారల యిండ్లను కూడా పోలీసులు రక్షిస్తున్నారు. కొన్ని ప్రాంతాలలో పనిచేస్తున్నవారిని కొట్టటం బాంబే వర్క్‌షాపులో పనిలో ప్రవేశించాడనే కారణంతో ఒకరిని పొడవటం కూడా జరిగింది. విధ్వంస ప్రయత్నాలూ, లాఠీ చార్జీలు, పైకాయింపు సమ్మెలు బాష్పవాయు ప్రయోగాలను గురించి వార్తలు యింకా వొస్తూనే వున్నాయి.

ఆంధ్రదేశంలో తంతితపాలా శాఖలో 75 శాతం పోస్టుమెన్, 65 శాతం నాల్గవ తరగతి ఉద్యోగులూ పనిచేస్తున్నారు.

కేంద్ర పబ్లిక్ వర్క్స్ శాఖలో 98 శాతం పనిచేస్తున్నారు.

రైల్వేశాఖా మాత్యుడు శ్రీ జగజీవన్‌రామ్ నేడు మాట్లాడుతూ రైల్వే ఉద్యోగులలోఅత్యధిక సంఖ్యాకులు తమ విధి నిర్వహణలో పాల్గొన్నారనీ, దేశవ్యాప్తంగా రైళ్లు సక్రమంగా నడుస్తున్నాయనీ అన్నారు.

ఇటీవల భారతీయశాస్త్రజ్ఞులు పశ్చిమజర్మనీలో డీమాగ్ కర్మాగారాన్ని దర్శించారు.

'ధరలు పెంచేందుకు సమ్మెను ఉపయోగించవద్దు'

—మైసూరు వ్యాపార ప్రముఖుని విజ్ఞప్తి

బెంగుళూరు, జులై 13 : మైసూర్ వ్యాపారసంఘ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఉదయాకర్ "ధరలు మామూలుగా ఉండేట్లు చూడవలసిందిగా, కేంద్రప్రభుత్వ సిబ్బంది చేసిన సమ్మెను ధరలను పెంచేందుకు ఉపయోగించవద్దని" వ్యాపారస్థులకు విజ్ఞప్తిచేశారు.

"కల్పిత ద్రవ్యసంక్షోభమువల్ల ధరలు పెరిగినను, అవసర సమయంలో, ఆ అనుకూలాన్ని ధరలను పెంచేందుకు ఉపయోగించకుండా ఉండటము వ్యాపారుల విధ్యుక్తధర్మము. వారికది అతిక్రమించరాని విధి. నీతినియమాల ప్రకారము నడచుకుంటామని వ్యాపారులు బుజువుపరచుకోవాలి. ఇది సమయము" అని పత్రికా ప్రకటనలో శ్రీ ఉదయాకర్ పేర్కొన్నారు.

క్షమాపణ చెప్పుకున్న ఉద్యోగుల విడుదల: రాష్ట్రంలో సమ్మెస్థితి

పలుచోట్ల రైళ్ల రాకపోకలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

విజయవాడ, జులై 13: కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె సందర్భమున నిటి సాయంత్రం ఈ పట్టణంలో పోలీసులు 11 మంది రైల్వే ఉద్యోగులను అరెస్టుచేశారు.

లోకోషెడ్ కార్మికులను, రైలయిన్ ఎగ్జామినర్లను సుమారు 200మందిని పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారనీ, ఆ తరువాత వారిలో చాలామంది క్షమాపణ చెప్పుకున్నందువల్ల విడుదలచేశారనీ విశ్వసనీయంగా తెలిసింది.

విజయవాడ రైల్వేడివిజనల్ కార్యాలయాల సిబ్బందిలో నూటికి 60 మంది ఈ మధ్యాహ్నం పనిలోకి వెళ్ళలేదని తెలుస్తోంది. వర్క్‌షాపులలో మాత్రం నూటికి నూరుమంది ఉద్యోగులు హాజరయ్యారు. ఆదాయంపన్ను, సెంట్రల్ ఎక్సైజ్ శాఖల కార్యాలయాలు మామూలుగానే పనిచేశాయి. ఆర్. ఎం. ఎస్. లో ఈవేళ పరిస్థితి మెరుగుగాఉన్నదని తెలిసింది. క్రొత్తగా 26 మందిని తీసుకున్నారు. మొత్తం 177 మంది. ఆర్. ఎం. ఎస్. ఉద్యోగులలో నిన్న 70మంది మాత్రమే పనికివచ్చారు. కాని ఈ వేళ క్షమాపణ చెప్పుకున్న 25 మందితో సహా 100 మంది హాజరయ్యారు. రేపు మరికొందరు పనిలో చేరవచ్చునని తెలుస్తోంది. రాజమండ్రి, విజయనగరం, నెల్లూరు, తెనాలి, కొకినాడ పట్టణాలలోని ఆర్. ఎం. ఎస్. కార్యాలయాలు యథాప్రకారం పనిచేస్తున్నాయని సమాచారం అందింది. విశాఖపట్టణంలో మాత్రం పరిస్థితి సంతృప్తికరంగాలేదు. రాజమండ్రిలో ఆరుగురు రైల్వేఉద్యోగులను పోలీసులు నిర్బంధంలో ఉంచారనీ, ఆ తరువాత సమ్మెలో పాలొనమని వ్రాసి ఇచ్చిన మీదట వారిని విడుదలచేశారనీ తెలియవచ్చింది.

తంతితపాలా కార్యాలయాలసిబ్బంది అందరూ పనిలోకి వచ్చారనీ, టెలిఫోన్ ఎక్స్ఛేంజిలో మరో 8 మంది హాజరయ్యారనీ పి. టి. ఐ. విలేఖరి తెల్పుతున్నాడు. సమ్మెలో పాల్గొన్న తాత్కాలిక ఉద్యోగులందరికీ ఒక నెల రోజులు గడువుఇస్తూ బర్తరఫ్ తాఖీదులు సంపబడినవనీ, భాయపు ఉద్యోగులను తాత్కాలికంగా ఉద్యోగాలనుంచి తొలగిస్తూ ఉత్తరువులు జారీ అయ్యాయనీ, తంతితపాలాశాఖ ఉద్యోగులు 28 మంది తపాలాశాఖ ఉద్యోగులు 13 మంది టెలిఫోన్ ఎక్స్ఛేంజి ఉద్యోగులు నిన్న సమ్మెలో పాల్గొన్నారు, వీరంతా ఈ వేళలో కార్యాలయాలకు హాజరు అవుతారని తెలియవచ్చింది. జిల్లాకలెక్టర్ శ్రీ కె. ఎం. సర్దార్ ఖాన్ రెవన్యూ డివిజనల్ అధికారి శ్రీ సి. సంకటామయ్య నిన్న ఈ పట్టణాన్ని ఇతరచోట్లను దర్శించి, పరిస్థితులను పరిశీలించారు.

తాలూకాలో ఎక్కడా గొడవలు

4 వ పేజీ చూడుము

ఉద్యోగులలో వివేకోదయం

కొన్నిచోట సమ్మెవిరమణ

చాండీగడ్, జులై 13: సిమ్లాలోవున్న పంజాబు అకౌంటెంటు జనరల్ ఆఫీసు సిబ్బంది సమ్మె విరమించినట్లు తెలిసింది. ఆ ఆఫీసులో పనిచేసే 1304 మందిలో 1070 మంది నిన్న సమ్మె చేశారు. వారిలో 70 మంది అరెస్టుచేయబడ్డారు.

జబ్బల్పూర్‌లోని తంతితపాలా వర్క్‌షాపు సిబ్బంది సమ్మె విరమించారు.

ఈ పరిసరంలోని బిమేరియా ఆర్డినెన్సు ఫాక్టరీ బక్కదాంట్లో మాత్రమే ఇంకా సమ్మె జరుగుతుంది. అందులోకూడా 80% సిబ్బంది మాత్రమే సమ్మె చేస్తున్నారు.

తిరుచిరాపల్లిలో నిన్న సమ్మె చేసిన పోస్టు జవాన్లు అంత ఇవ్వాళ పనిలోకి వచ్చారు.



ఆ పెద్దమనిషి నీకేదో డబ్బు బాకీ వున్నాడన్నావ్ కదూ? డబ్బు ఇవ్వలేకపోతే సైకిల్ తీసుకోలేకపోయావా?

రైల్వేస్టేషన్ వద్ద పికెటింగ్ జరుపుతున్నారనే ఆరోపణపై నేటిమధ్యాహ్నం పోలీసులు 12 మందిని అరెస్టుచేశారు. ఆ తరువాత వీరు క్షమాపణ చెప్పుకొని పికెటింగ్‌లో పాల్గొనమని హామీ ఇచ్చి విడుదలయ్యారు. నౌకాబల ఆయుధాల డిపో కార్మికులు సమ్మెలో పాల్గొనే విషయమై తమ నిర్ణయాన్ని పునః పరిశీలించుకుంటున్నారనీ, బహుశః రేపు వీరు పనిలోకి వెళ్ళవచ్చుననీ అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది.

కొవ్వూరు పోస్టుమాస్టర్ అరెస్టు

తాడేపల్లిగూడెం, జులై 13 కొవ్వూరు పోస్టుమాస్టర్ శ్రీ పి. ఎస్. ఎస్. రాజును అరెస్టుచేసినట్లు పశ్చిమ గోదావరి జిల్లాపోలీసు సూపరింటెండెంట్ శ్రీ శ్రీనివాసన్ "ఆంధ్రపత్రిక" విలేఖరికి చెప్పారు.

మారుటేరులో ముగ్గురు తపాలాశాఖ ఉద్యోగులు, ఇద్దరు టెలిఫోన్ ఎక్స్ఛేంజి ఉద్యోగులు భీమవరంలో 65 మంది తపాలాశాఖ ఉద్యోగులు, 10 మంది టెలిఫోన్ ఎక్స్ఛేంజిఉద్యోగులు పాలకొల్లులో పోస్టుమాస్టర్‌తో సహా 28 మంది తపాలాశాఖ ఉద్యోగులు 13 మంది టెలిఫోన్ ఎక్స్ఛేంజి ఉద్యోగులు నిన్న సమ్మెలో పాల్గొన్నారు.

విశాఖపటణం

విశాఖపట్టణం, జులై 13 : వాల్తేరు

జాతీయ జీవనాడుల నిరంతరము మనము స్పందింప జేయుచుండాలి.

ముఖ్యమైన పోస్టల్, టెలిగ్రాఫ్, టెలిఫోన్ సర్వీసులు యీ సమ్మెకాలములో పూర్తిగా పనిచేయు చుండి తీరవు.

మీరు యీ సర్వీసులకు పరిమితమైన పనినిస్తూ, మాకు సహాయపడవలెను.

తంతి, తపాలాశాఖ

DA 60/264

మీ సంగ్రహ ప్రకటనలకు

ఫోన్ నెం: 2544 ద్వారా వివరములు తెలిసికొనండి లేక మేనేజరు, ఆంధ్రపత్రిక, నెం.7, తంబుచెట్టివీధి, మద్రాసు-1 వారిని కలుసుకొనండి.

మంత్రి డి.గోపాలాచార్యులవారి

అరుణ

స్టీల్ టానిక్

అయోహోమ్యమంత్రజలమునిచే సుధాయిత

టెండరు నోటీసు

పట్టిమగోదావరిజిల్లా, తాడేపల్లి గూడెం తాలూకా, మీనవల్లూరు గ్రామములోని విశాల సహకార భరవతి సంఘము లిమిటెడ్ నెం. 2118 రు నకు గోడౌను బిల్డింగ్సు నిర్మించుటకు సంఘ బిభంధనలకు లోబడి సీల్డు టెండర్లు కోరబడుచున్న వి.5% దరావతుతో 20-7-60 శాస్త్రీలోగా యీదిగువ సంతకదారునకు టెండర్లుదాఖలు చేసుకొనవలయును. టెండరు తర్వంటేజు పద్ధతి.

ఎస్టిమేటు మొత్తం విలువ సుమారు రు. 25000/- జి. వెంకటేశ్వరరావు. కార్యదర్శి. మీనవల్లూరు, 6-7-60

ది ఈస్ట్రన్ షిపింగ్ కార్పొరేషన్ లిమిటెడ్,

మద్రాసు-నాగపట్నం/స్ట్రెయిట్స్ కి. క. "స్టేట్ ఆఫ్ మద్రాస్"

తేది 17-7-60 న మద్రాసు నుండి 18-7-60 తేది నాగపట్నం నుండియు బయలుదేరును. మద్రాసులో ఓడ రేవుకు యేర్పాట్లు వార్తాస్త్రీలో ఉదయం 10 గంటల నుండి ప్రారంభ మగును. కాగ సా॥ 5 గంటలకు రేవు వదలును.

నవరింపబడిన కరెన్సీరేగులేషను విధానము ప్రయాణీకులమెలుకకు ప్రత్యేకముగా తెలుపుచున్నది. ఇండియానుండి ఇతర దేశాలకు తీసికొని పోవుటకు లేక ఇతరదేశాలనుండి ఇండియాకుతెచ్చుటకు ప్రయాణీకుడు వద్ద రు. 75/- లు లేక కంటే అధికమైన విదేశీ కరెన్సీకి లోబడియుండకూడదు. ఈ నోటిఫికేషన్ కాపీ మా ఆఫీసులో చూడవచ్చును.

ఏజెంట్లు:

కె.ఎం. షేక్ మహమ్మద్ ఆదర్ అండ్ కంపెనీ

41, సింగిరెడ్డివీధి, మద్రాసు-1. ఫోన్: 4972. తంతి: "Eastshipco"

దక్షిణ రైల్వే

మదురకల్లు కోడ్ రైల్వేస్టేషనులో కాశా బాక్స ఉపహారశాల మరియు ప్లాట్ ఫారం స్టాలు యేకముగానడుపుటకు కంట్రాక్టు మదురకల్లి రోడ్ రైల్వేస్టేషనులో, కాశాపర ఉపహారశాలను, ప్లాట్ ఫారం స్టాలను యేకముగా నడుపుటకు అనుభవ మున్నవారి నుండి టెండర్లు కోరబడుచున్నవి. కంట్రాక్టుకు సంవత్సరమునకు రు. 240. ఈ లైసెన్సు ఫీజు పూర్తిగా కాశ్మీరిక మైనది. రైల్వే వారి యిచ్ఛానుసారము మార్పు చేయబడగల్గును. మార్పు చేసిన లైసెన్సు ఫీజు, కంట్రాక్టు యిచ్చినతేదీనాటినుండి రెండు నెలల్లో చెల్లించవలసియుండును.

లైసెన్సు పొందుగోరక, యీ పనికై టెండరు కొనబడినదరఖాస్తుదారు, సెక్యూరిటీ డిపాజిట్టుగా రు. 100. చెల్లించవలెను. కాబడుకొన్న దానినమునుసరించి, నీటికి, కరెంటుకుకూడా అదనముగా డిపాజిట్టు చెల్లించవలెను.

దరఖాస్తునందు లోగడ తమకు గల పూర్తి అనుభవము తెలియపరుస్తూ, అర్హత పత్రములు కాపీలున్ను, ప్రస్తుతపు ఇన్కంటాక్సు చెల్లించినపర్తి ఫికేటున్ను జతపర్చి చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు, (R.R.) దక్షిణ రైల్వే, పార్కు టౌన్, మద్రాసు, వారికి 31-7-60 తేదీన లేక అంతకుముందుగా చేరగలట్లు పంపవలెను. దరఖాస్తుదారు తన దరఖాస్తులో తాను నిమ్నకులమునకు లేక నిమ్నజాతికి చెందినవాడైనచో, ఆ వివరములు తెలుపవలెను.

టిక్కమర్షియల్ సూపరింటెండెంటు, 6-7-60 మద్రాసు-3.

ఏజంట్లు కావలెను

ఆకర్షణీయమైన డిజైనులుగల మా అఖ్సెటీ కాలెండర్ల పై ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను. మంచిక మిషను. వివరాలకు 25వ॥ పోస్టాంపుతో వ్రాయండి. Ajanta Art Calendar Mfg. Co., P. B. No. 235, MADRAS-1.

కావలెను

చురవమైన రేట్లలో మోటారు ఇన్సురెన్సు చేయించుటకుగాను ఆంధ్రప్రదేశ్ యందంతటా బ్రాంచి మేనేజర్లు, ఇన్స్పెక్టర్లు, ఆర్గనైజర్లు కావలెను. వ్యాపార పూచీ ముఖ్యము. సంప్రదించండి:

మోటార్ ఓనర్స్ మ్యూచువల్ ఇన్సూరెన్స్ కంపెనీ, లిమిటెడ్, బెసెంట్ రోడ్, గవర్నరుపేట, విజయవాడ - 2.

వెంబనాడ్ బ్రాండ్

తెల్లసిమెంటు

కావలసినవారు

మ ము సం ప్ర దిం చం డి

మద్రాసు, ఆంధ్ర, మైసూరు, పాండిచ్చేరి, రాష్ట్రములకు డిస్ట్రిబ్యూటర్లు:

ట్యూబ్ సప్లయిస్ ప్రైవేట్ లిమిటెడ్, కలింగ ట్యూబ్స్ సోల్ ఏజెంట్స్ (దక్షిణ ప్రాంతము)

6, ఆర్మీనియన్ వీధి, పి.బి. నెం. 60, మద్రాసు - 1.

స్టాకిస్టులు: సౌత్ ఇండియా కార్పొరేషన్ (ఎ)సి. లిమిటెడ్, మద్రాసు-1.

టెండరు నోటీసు

ఈదిగువ కనుపరచిన పెపులు సప్లయి చేయుటకు టెండరు 20-7-60 న తేదీ సా॥ 3 గం॥లవరకు తీసుకొనబడును. టెండరువెంట పెపుల ఖరీదు 5% డిపాజిట్టు చెల్లించి టెండరు దాఖలా చేసుకోవలయును. తదితర విషయములు ఆఫీసు పని గంటలలో తెలుసుకోవచ్చును.

1) 2" డయామీటరు గాల్వనైజుడు పైపులు 1500 అ॥
2) 1" ,, ,, 500 అ॥
3) ¾" ,, ,, 250 అ॥

ఎ. ఈశ్వరయ్య, కార్యనిర్వాణాధికారి. పంచాయితీ ఆఫీసు, యమ్మిగనూరు తా॥

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

స్పెసిఫికేషన్ CEB-T 28/60.

హైటెన్షన్ ప్రొటెక్షన్ రిలేస్ ఫోర్ ఎక్స్ మెంటు సప్లయిచేయుటకై నిర్ణయించిన ఫారములో మూసిన కవరులో సీలువేసిన టెండర్లను యీ క్రింది సంతకదారునికి 12-8-60 తేదీ సా॥ 5 గంటలవరకు దాఖలుచేసికొని, 13-8-60 తేదీన ఉ॥ 11 గంటలకు, అప్పట్లో హాజరైయున్న టెండర్లు లేక వారి ప్రతినిధుల యెదుట తెరువబడుదురు. టెండరుకవరుపై "హైటెన్షన్ ప్రొటెక్టివ్ రిలేస్ ఫోర్ ఎక్స్ మెంటు సప్లయికి టెండరు" అని వ్రాయవలెను.

ఇందుకు సంబంధించిన స్పెసిఫికేషన్ CEBT. 28/60 కాపీలు కావలసినవారు కాపీ 1 కి॥ రు. 20-40 చెలానా రూపములో చెల్లించి క్రింది సంతకదారు వద్ద దాఖలుచేసి పొందవలెను. (పై సొమ్ములో సీలుటాక్సు కూడా చేరియున్నది). దీనిని స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ నందుగాని స్టేటు బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలలో దీనియందు దినము, ఆంధ్రప్రదేశ్ గెజిటీలలో దీని దినము "ఎస్. డిపాజిట్సు అండ్ అడ్వాన్సెస్ - పార్టు II డిపాజిట్సు శాట్ కేటింగ్ ఇన్టరెస్టు-సి. అదర్ డిపాజిట్సు అండ్ అకౌంట్స్ - డిపాజిట్సు ఆఫ్ లోకల్ ఫండ్స్-అదర్-సండ్రీ స్టేట్ యిలెక్ట్రిసిటీ బోర్డు వర్కింగ్ ఫండ్స్-III సి. ఆర్. రిమిటెన్సెస్ అన్ అకౌంట్ ఆఫ్ స్టేట్ యిలెక్ట్రిసిటీ బోర్డు-సూపరింటెండింగ్ ఇంజనీరు—టెక్నికల్ (ఎలెక్ట్రికల్)" అనుఖాతాకు చెల్లించి చెలానుపొందవలెను.

స్పెసిఫికేషనులకు చెల్లించిన సొమ్ము యే స్థితిలో కూడా తిరుగు జమ యివ్వబడదు. మనిఆర్డర్లు, పోస్టలు ఆర్డర్లు, రొఖము, చెక్కులు అంగీకరింపబడవు.

సూపరింటెండింగు ఇంజనీరు.
టెక్నికల్ (ఎలెక్ట్రికల్)
10-8-8 'ఇంటిఖాబ్ మన్జిల్'
ఎ.సి.గార్డ్సు, హైదరాబాద్ (దక్కన్)
ఫోన్ నెం: 2604 తంతి: SETEC

టెండరు నోటీసు

ఈ దిగువ కనుపరచిన పనులకు 18-7-60 తేదీ సాయంత్రం 3 ఘంటలవరకు టెండర్లు తీసుకొనబడును. టెండరు వెంట ఆయా పనులకు ఎదురుగా కనుపరచిన డిపాజిట్టు మొత్తములు ఆఫీసునందు చెల్లించి టెండరు దాఖల చేసుకోవలయును. తదితర విషయములు ఆఫీసు పనిగంటలలో తెలుసుకొనవచ్చును.

పని పేరు	ఎస్టిమేటు మొత్తము	డిపాజిట్టు మొత్తం
(1) క్రొత్తగా నిర్మించబడిన హరిజన కాలనీలో	రు. 6,200	310-00
(2) హరిజన కాలనీలో రోడ్డు వేయుట.	రు. 2,450	122-50
(3) పెద్దకమేలా దగ్గరనుండి కర్నూలు రోడ్డు వరకు కాలువకు రివిటుమెంటు కట్టుట.	రు. 1,650	87-50
(4) పెద్దకమేలా దగ్గర మోరినుండి కాలువ వరకు రివిటుమెంటు కట్టుట.	రు. 500	25-00

పంచాయితీ ఆఫీసు
యమ్మిగనూరు
తా॥ 8-7-1960

(సం) ఎ. ఈశ్వరయ్య,
కార్యనిర్వాణాధికారి.

క్రీడారంగం

ఆంధ్ర క్రికెట్ సంఘానికి రు. 3 వేల గ్రాంటు రద్దు

ముఠారాజకీయాల దుష్ఫలితం

హైదరాబాదు, జులై 13: పూర్వపు ఆంధ్రరాష్ట్రం క్రికెట్ సంఘానికి ఏటా ఇచ్చే మూడు వేల రూపాయల గ్రాంటును ఆంధ్రప్రదేశ్ క్రీడామండలి రద్దుచేసింది. ఆంధ్ర సంఘాలలోని ముఠారాజకీయాల కారణంగా ఈ చర్య తీసుకొన్నారు.

జులై మూడవ తేదీన, ఆంధ్ర క్రికెట్ సంఘ సమావేశం గుంటూరులో జరిగినప్పుడు సభ్యులు రెండు ముఠాలుగా చీలి తమది బలమైనదంటే తమది బలమైనదని వాదించారు.

ఒకవర్గం, మంత్రి శ్రీ వి. బి. జి. రాజును అధ్యక్షునిగా ఎన్నుకోగా ఇంకోవర్గం శ్రీ ఎమ్. హనుమంతరావు గారిని ఎన్నుకొన్నది.

ఆంధ్రప్రదేశ్ క్రీడామండలి కార్యదర్శి శ్రీ అబ్బాస్ ఆ సమావేశాలలో పరిశీలకుని హోదాలో పాల్గొన్నారు. రెండు ముఠాలమధ్య రాజీ కుదర్చడానికి ఆయన చేసిన ప్రయత్నం విఫలమైనట్లు తెలిసింది.

ఒలింపిక్ ఫుట్ బాల్ జట్టు

మేనేజర్‌గా, శిక్షకునిగా జియా, రహీంల ఎన్నిక

న్యూఢిల్లీ, జులై 12: వచ్చే నెలలో రోమ్‌లో జరుగనున్న ప్రపంచ ఒలింపిక్ పోటీలలో పాల్గొననున్న భారత ఫుట్‌బాల్ జట్టుకు మేనేజర్‌గా శ్రీ కె. జి యా యుద్దీన్ను (బొంబాయి), శిక్షకునిగా శ్రీ రహీంను (హైద్రాబాదు) అఖిల భారత ఫుట్ బాల్ సమాఖ్య పర్యటన ఉపసంఘం నేడిక్కడ ఎన్నుకొన్నది.

భారత ఒలింపిక్ సంఘం అంగీకరించేపక్షంలో శ్రీ కె. కె. గంగూలిని (సర్వీసెస్) రెండవ మేనేజర్‌గా పంపేందుకు, లేనిపక్షంలో శ్రీ పైలన్ మన్నాను సహాయ శిక్షకునిగా పంపేందుకు ఉపసంఘం తీర్మానించింది.

నవంబర్ ఒకటవ తేదీనుంచి భారత జేకంలో పోవియెట్ ఫుట్ బాల్ జట్టు తొమ్మిది మ్యాచీలలో పాల్గొనేందుకు కార్యక్రమాన్ని నిర్ణయించింది.

బ్రహ్మానందం బాడ్మింటన్ పోటీలు

మరికొన్ని ఫలితాలు

మద్రాసు, జులై 13: చెన్నపురి ఆంధ్రమహాసభ నిర్వహిస్తున్న బ్రహ్మానందం మెమోరియల్ బాడ్మింటన్ పోటీలలో, నేడు "సి"డివిజన్ మ్యాచీలు మాత్రమే జరిగినవి.

పెరంబూర్ గ్రౌండ్స్ యునైటెడ్ క్లబ్, ఆనందవికటన్ రిక్రియేషన్ క్లబ్‌ను 25-29, 29-6, 29-17, పాయింట్లతోను, కమూర్ బాడ్మింటన్ క్లబ్‌ను 29-16, 29-25 పాయింట్లతోను, స్ప్రింగ్ ఫీల్డ్సును రిక్రియేషన్ క్లబ్ జి. టి. ఏ. టీమును 21-29, 29,27. 29-16 పాయింట్లతోను ఓడించి చేసినవి.

సంగ్రహవార్తలు

చెన్నపురి ఆంధ్రమహాసభ నిర్వహించిన రత్నస్మారక చతురంగం పోటీలు సమాప్తమైన సందర్భంలో 11 వ తేదీన జరిగినసభలో మహాసభ అధ్యక్షులు శ్రీ కె. వి. సోమయాజులు బహుమతులు పంచిపెట్టారు. 2½ పాయింటు సంపాదించిన తొమ్మిదేళ్ళ బాలుడు సుందరంకు చెండికప్పును ప్రత్యేకంగా బహూకరించారు.

కలకత్తా సీనియర్ డివిజన్ ఛాంపియనులైన మోహన్ బగన్ ఫుట్ బాల్ క్లబ్బు తూర్పు ఆఫ్రికా (నైరోబీ) ఇండియన్ హైకమీషనర్ ఆహ్వానంపై వచ్చే వేసవికాలంలో తూర్పు ఆఫ్రికాలో పర్యటించనున్నారు. టిరు చెన్నై మ్యాచీలతో సహా మొత్తం 25 పోటీలలో ఈ జట్టు పాల్గొంటుంది.

ఆఫ్రికా రాజ్యాలకు హామర్‌షెల్డు ఆహ్వానం

న్యూయార్క్, జులై 11: కటంగా ఉదయం కాంగో పరిస్థితిపై తనతో చర్చించటానికి తొమ్మిది ఆఫ్రికా రాజ్యాల ప్రతినిధులను తనతో సమావేశానికి రమ్మని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ హామర్‌షెల్డు కోరారని తెలుస్తున్నది. కాంగోకు పంపాల్సిన సైనిక, తదితర సహకారాలని గురించి ఈ సమావేశంలో చర్చిస్తారని తెలుస్తున్నది. అసలు కాంగో ప్రభుత్వం ఐక్యరాజ్యసమితిని సైనికదళాలు పంపమని కోరవచ్చునని కాని యింతవరకూ అలాంటిదిజరుగలేదనీ ఒకవార్త వచ్చింది.

ప్రధాన కార్యదర్శి ఆహ్వానించిన దేశాలు ఇథియోపియా, లిబేరియా, ఘనా, ట్యునీషియా, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్, సూడాన్, లిబియా, మొరాక్కో, గ్వినియాలు.

లలిత కళా పరిషత్తు

రాష్ట్రంలో ఏర్పాటుకు ప్రభుత్వ నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 13: ఆంధ్రప్రదేశ్ 'లలిత కళా అకాడమి' ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిశ్చయించింది. దీని ప్రధాన కార్యస్థానం ఇక్కడేవుంటుంది. అయితే జనరల్ కౌన్సిల్ సభ్యులలో నాలుగింట మూడువంతుల మంది తీర్మానిస్తే కార్యస్థానం మార్చవచ్చు. దీనిని జాతీయ లలిత కళా అకాడమీకి అనుబంధం చేస్తారు:

అకాడమి విధులలో కొన్ని ఇవి: అర్హులకు స్కాలర్‌షిప్పులద్వారా లలిత కళలలో కృషి చేసేందుకు ప్రోత్సాహమివ్వటం; వివిధ కళా సంస్థల కృషిని సమన్వయ పరచటం; అవసరమైనచోట్ల ప్రాంతీయ కళా మంటపాలు నెలకొల్పటం; ప్రాచీన, మధ్యయుగపు, ఆధునిక, కళాసాహిత్య, చిత్రలేఖనాది అంశాలపై ప్రచురణలు సాగించటం; వ్యక్తిగతంగా కళాప్రదర్శనలు-రాష్ట్రంలోను, బయటాకూడా-ఏర్పాటు చేయించటం; ఏటా ఒక రాష్ట్రీయ కళాప్రదర్శన, ఒకజాతీయ కళాప్రదర్శన నిర్వహించటం; ప్రదర్శనలద్వారా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో సంబంధాలు పెంపొందించుకోవటం; రాష్ట్రంలో అర్హులయిన కళాకారులకు బహుమతులు, స్కాలర్‌షిప్పులు ఇవ్వటం; చెప్పుకోదగిన కృషి చేసినవారికి తగువిధంగా సత్కరించటం; ఆంధ్రదేశపు జానపద కళలను పునరుద్ధరించటం; శిల్పులు, చిత్రకారులు, కళా పనివారు మొదలగువారి ఇబ్బందులు, కోర్కెలు, అవసరాలు గమనించి సంప్రదాయ సిద్ధమయిన పద్ధతులను పునరుద్ధరించటం.

రష్యా చర్యకు అమెరికా నిరసన

వాషింగ్టన్, జులై 12: అమెరికా 'అక్రమంగా అమెరికా గస్తీవిమానాన్ని కాల్చివేయడంకు రష్యాకు తీవ్ర నిరసన తెల్పింది. అమెరికా విమానము రష్యాకు చెందిన 80 మైళ్ళ భాగంలో ఎప్పుడూ లేదనికూడా అమెరికా పేర్కొన్నది.

మాస్కోలోని రష్యా విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖకు అమెరికా నిరసన పత్రాన్ని అందజేసింది. అంతర్జాతీయ సముద్ర భాగంపైవున్న అమెరికా 'ఆర్. బి-47' విమానాన్ని రష్యా సైనికదళం "కావాలని పడగొట్టిందని" అమెరికా పేర్కొన్నది.

అమెరికా విమానాన్ని కాల్చడం లాంటి చర్యలవల్ల తీవ్రపరిణామాలు కల్గుతాయని, వాటికి బాధ్యత రష్యాయే వహించవలసి వుంటుందని అమెరికా పేర్కొన్నది.

మే 1 న కాల్చివేయబడినట్ ఆర్. బి-47' విమానానికి సంబంధ ముందని రష్యా చెప్పటాన్ని అమెరికా నిరాకరించింది. ఈ విమానాలు గూఢచారి పనులకు ఉపయోగింపబడలేదని అమెరికా పేర్కొన్నది.

ఆర్. బి-47' విమానంలోని ఇద్దరు అధికారులను (బ్రతికివున్న) విడుదల చేయవలసిందిగా అమెరికా కోరింది. మాస్కోలోని అమెరికా ప్రతినిధికి వెంటనే ఈ ఇద్దరు అధికారులను చూచేందుకు అనుమతి నివ్వవలసిందిగా కూడా అమెరికా కోరింది.

బేరెంట్స్ సముద్రంలో అమెరికా విమానాన్ని కాల్చడం "అంతర్జాతీయ సంఘటన కల్పించేదుకు ఆలోచించి చేసిన బాధ్యతారహిత ప్రయత్నం"అని రష్యాపై ఆరోపిస్తూ ఐసెన్ హోవర్ పత్రికా వ్యవహారాలశాఖ కార్యదర్శి శ్రీ హాగర్టీ ప్రకటించారు.

అమెరికా 'ఆర్-బి-47' విమానం అంతర్జాతీయ సముద్రభాగంపైఉన్నదే కాని రష్యా సముద్రభాగంపై కాని, రష్యా భూభాగంపైగాని ఎప్పుడూ ఎగురలేదని హాగర్టీ పేర్కొన్నారు.

అమెరికా విమానాన్ని కాల్చివేశామని రష్యా పేర్కొన్న ప్రకటనపై పూర్తి వివరాలు తయారు చేయవలసిందని శ్రీ ఐసెన్ హోవర్ రాష్ట్ర, రక్షణ శాఖలను ఆదేశించారు.

వాషింగ్టన్‌లోని విదేశాంగశాఖ రష్యా ప్రకటన పై వ్యాఖ్యానించేందుకు నిరాకరించింది.

విమానం కూల్చినందుకు బహుకృతి

అమెరికా 'ఆర్ బి-47' గస్తీ విమానాన్ని జూలై 1 కాల్చిన రష్యా విమాన దోపకునికి "ఆర్డర్ ఆఫ్ రెడ్ బానర్" బహూకరించారని నేడు 'టాస్' ప్రకటించింది.

(బ్రతికివున్న ఇద్దరు అధికారులు రష్యా చట్టం ప్రకారం విచారింపబడుతారని రష్యా నిరసన పత్రంలో పేర్కొన్నది.

భద్రావతి, బెంగుళూరులలో పోలీసు నిషేధాజ్ఞలు

కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలలో చాలాచోట్ల మామూలుగా పని

బెంగుళూరు, జులై 18: ఇక్కడ కేంద్రప్రభుత్వ సిబ్బంది సమ్మెక్రమేణా చితికిపోతోందనీ, మొదటిరోజుకంటె రెండవరోజు ఎక్కువమంది పనులలోకి వచ్చారనీ అధికారులు అన్నారు.

పౌర విమానయాన, గారిజన్ ఇంజనీరింగ్, మిలిటరీ ఇంజనీరింగ్, ఎలెక్ట్రానిక్స్ పరిశోధనాసంస్థల సిబ్బందిసంఘాలు సమ్మె నోటీసులను ఉపసంహరించుకొన్నాయి.

బెంగుళూరు నగర రైల్వేస్టేషన్లోనూ: కంటోన్మెంటు స్టేషన్లోనూ నేటిపొద్దున నిన్నటికంటె తక్కువ సిబ్బంది హాజరయారు. కాని మధ్యాహ్నం చాలామంది తిరిగిరావటంతో రైళ్ళ రాకపోకలు యథావిధిగా సాగాయి.

ఇంతవరకూ ఈ రాష్ట్రంలో 187 మందిని అరెస్టుచేశారు. బెంగుళూరులో నిన్నా ఇవ్వాళా మొత్తం 45 గురు అరెస్టు అయారు. వీరిలో ముఖ్యులు స్థానిక కార్యాచరణ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. జయరామన్, దక్షిణరైల్వే సిబ్బంది సంఘం అధ్యక్షు, కార్యదర్శులు శ్రీ పి. సుబ్బారావు, శ్రీ కె. ఎస్. సౌందరరాజన్.

రాష్ట్రమంతటా పరిస్థితి ప్రశాంతంగానే ఉన్నదనీ, కార్మిక భద్రతలకు భంగంకలిగించే పెద్ద సంఘటన లేమీ జరగలేదనీ ప్రభుత్వం ప్రకటించింది.

బెంగుళూరులోనూ, భద్రావతిలోనూ ఒక వారంరోజులపాటు ఊరేగింపులూ, సభలూ జరుపరాదనీ, రాళ్లు కొరడాలూ, కర్రలూ మొదలయిన వేవీ పట్టుకు తిరగరాదనీ, న్యాయచట్టాలంటే నిరసనభావం కలిగించే ప్రచారం చేయరాదనీ నిషేధించారు.

తంతి తపాలా సౌకర్యాలవృద్ధి

మైసూరు సర్కిల్ తంతి తపాలా శాఖ డైరెక్టరు నేడొక ప్రకటనచేస్తూ బెంగుళూరు, మైసూరు, కోలార్ జిల్లాలలో తప్ప మిగతా అన్నిచోట్ల సిబ్బంది సూటికి నూరునుండి పనులలోకి వస్తున్నారన్నారు.

బెంగుళూరులో సూటికి దాదాపు 60 మంది పనిచేస్తున్నారు. అందుచేత మరి రెండు టెలిగ్రాఫ్ ఆఫీసులను కూడా తెరిచి తెరుస్తున్నారు. కర్నాటక టెలిఫోన్ తీగలను కత్తిరించారనీ, వెంటనే బాగుచేయించటమయిందనీ డైరెక్టరు తెలిపారు.

పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్ రైల్వే ఉద్యోగులతోనూ నగర మేజస్ట్రేటుతోనూ సంప్రతింపులు జరిపారు. అటు పిమ్మట పత్రికలవారితో మాట్లాడుతూ అక్కడక్కడ అల్లరులూ రాళ్ళు రువ్వటం జరిగాయనీ, ఇటువంటి వాటిని సహించి వూరుకోనేదిలేదని కార్మికులకు స్పష్టంచేశామనీ తెలియజేశారు.

ఒక్క అక్కౌంటెంటు జనరల్ ఆఫీసులోమాత్రం ఇవ్వాళకూడా హాజరు చాలా తక్కువగా వుంది. 1500 మందిలో 150 మంది మాత్రం హాజరైనారు. ఇ. ఎం. ఇ. కమాండ్ వర్కుషాప్ సిబ్బంది ఇవ్వాళకుంటీ సమ్మె చేయ నిశ్చయించారు కాని దరిమిలాను సమ్మె మానుకొని మామూలుగా పనిలోకి వెళ్ళారు.

సమ్మె ఏర్పాటుచేసిన వారే పనిలో ప్రవేశం

కేరళలో రెండవరోజు సమ్మె పరిస్థితి

తిరువనంతపురం, జులై 18: కేరళ రాష్ట్రంలోని కేంద్రప్రభుత్వ కార్యాలయాలలో సిబ్బంది హాజరు నిన్నటికంటే నేడు మెరుగుగావున్నదని అధికారులు ప్రకటించారు.

ఒక్క ఎర్నాకులంలోమాత్రం తంతి తపాలాసిబ్బంది ఆల్టే మంది హాజరు కాలేదు. కాలికట్టులో ప్రదర్శనలూ పికెటింగు జరిగాయి.

రైళ్ళు, విమానాల రాకపోకలు మామూలుగాజరిగాయి. కాలికట్‌లోకాస్త పెద్దలో నిన్న సమ్మె జరగలేదు. కాని ఇవ్వాళ 19 మంది హాజరుకాలేదు. పోర్ నూరులోని లోకోషెడ్డులో కూడా ఇవ్వాళసుంచీ 15 మంది సమ్మె చేస్తున్నారు.

ఆర్. ఎం. ఎస్. సిబ్బంది మాత్రం పూర్తిగా సమ్మెచేస్తున్నారు. ఆ పనిని తాత్కాలికసిబ్బంది, వలంటీర్లూ చేస్తున్నారు.

పోస్టాఫీసులలో మొత్తం మీద 26 శాతం హాజరు కనిపిస్తోంది. రాజధానిలోనూ, మరి 71 పోస్టాఫీసులు ఉత్తరాలు ఇళ్ళకు బట్వాడాచేయటంమళ్ళీ ప్రారంభించారు. రేపటి నుంచీ బజార్లలోని ఉత్తరాల పెట్టెలనుంచి కూడా టపాతీయటానికి సంకల్పించారు.

అక్కౌంటెంట్ జనరల్ ఆఫీసులో 800 మందిలో 282 మంది ఉద్యోగులు హాజరైనారు. వీరు కాక సూపరింటెండెంటు అంతా పనిలోకి వచ్చారు.

"సమ్మె ప్రజాస్వామ్య విరుద్ధంకాదు"

శ్రీ నెహ్రూకు అశోక్ మెహతా జవాబు

బొంబాయి, జులై 12: ప్రజాసోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా "కేంద్రప్రభుత్వ సిబ్బంది సమ్మెను సివిల్ అధికారాన్ని పడద్రోసేదిగా భావించటం తప్పు" అన్నారు.

ప్రధాని నెహ్రూ పైవిధంగా భావించటం తనకు విచారాన్ని కల్గించిందన్నారు. శ్రీ నెహ్రూ సమ్మెను ప్రజాస్వామ్య విరుద్ధమని పేర్కొన్నారు.

సమ్మె ప్రజాస్వామ్య విరుద్ధమా? లేక, సమ్మెను నిషేధించటం ప్రజాస్వామ్య విరుద్ధమా? అన్నదే ముఖ్య ప్రశ్నలని శ్రీ మెహతా అన్నారు. ఇంతవరకు ఏ పోలిటిస్టుకూడా "శాంతియుత సమ్మెను" ప్రజాస్వామ్య విరుద్ధంగా భావించలేదు అన్నారు. సమ్మెను అణచ చూచేందుకంటె సద్భావాన్ని కలుగచేసేందుకు ప్రయత్నించటము మంచిది అని శ్రీ మెహతా పేర్కొన్నారు.

సమ్మె ప్రభుత్వానికి రాజకీయ సవాలుగా బయలుదేరలేదు. కాని ఆర్థిక ఇబ్బందులవల్ల సమ్మె ప్రారంభమైనదని శ్రీ మెహతా అన్నారు.

"ధరలు పెరిగినందువల్ల కరవుభత్యం ఎక్కువ చేస్తే ఉద్యోగుల ఇబ్బందులు తీరడమేకాకుండా, ధరల నిర్ణయం చెయ్యడానికికూడా తగు కారణాలు ఏర్పడుతాయి. ప్రణాళికా విధానాలు సక్రమంగా నెరవేరుతవి. (ధరలను అదుపులో ఉంచక పోవటం ప్రస్తుత ప్రణాళికా విధానాల్లోని లోపము)

సమ్మె చాలా కాలము జరుగదు. ఉండదు. ప్రభుత్వం సమ్మెను అణచకలుగుతుంది. ముఖ్యంగా ఎక్కడైతే సమ్మెదారులు ప్రభుత్వాన్ని పెడగొట్టగూడదని నిశ్చయించారో అక్కడ. కాని 10 ఏండ్ల నుండివున్న వివాదం అంతటితో అంతమవుతుందా? "అని శ్రీ ప్రశ్నించారు.

కేంద్ర సిబ్బంది సమ్మె

రాజీకోసం ఢిల్లీకి గురుస్వామి ప్రయాణం

మద్రాసు, జులై 18: కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె పరిష్కారానికి గల అవకాశాలు పరిశీలించే నిమిత్తం నేటి రాత్రి తాము ఢిల్లీ వెళుతున్నామని అఖిల భారత రైల్వే పనివారల సమాఖ్య అధ్యక్షులు శ్రీ యస్. గురుస్వామి నేడు తెలియజేశారు. సమస్య పరిష్కారానికి సహాయపడగల అనేక మంది సంయుక్త కార్యాచరణ సమితి సభ్యులను అరెస్టు చేసినందుకు విచారం వెల్లడించారు. అధికారులు పరువుతోసంపట్టుబట్టక న్యాయమయిన వప్పందం పరుచుకునేందుకు ముందుకు రాగలరని ఆశిస్తున్నామన్నారు.

ఢిల్లీ నుంచి ఏమైనా పిలుపు వచ్చిందా? అని అడగగా తాము స్వయంగానే వెళుతున్నామన్నారు.

టెలిఫోన్, ఆర్. ఎం. ఎస్.

న్యూఢిల్లీ, జులై 12: టెలిఫోన్, ఆర్. యం. యస్. గురించి శ్రీ శంకర్ ఇలా చెప్పారు.

"బొంబాయి, నాగపూరు, కలకత్తా, జయపూరులలో ఆర్. యం. యస్. కార్యాలయాలలో పని సరిగా సాగలేదు."

"జబల్‌పూరులోని టెలిఫోన్ వర్కుషాపులో 100 కి 10 మంది పనిలో చేరారు. బొంబాయిలో 20 శాతం, కలకత్తాలో 50 శాతం, మాత్రం హాజరయారు. భగల్పూరులో కేబుల్స్ తెరకోశారు. నాగపూరువద్ద బొంబాయి-నాగపూరు ట్రంకు లైన్ కోసినేశారు. ఢిల్లీలో ఇలాంటి ప్రయత్నం జరిగింది. అయినా ఉదయం 6 గంటల కల్లా మళ్లీ సరిచేశారు. నాగపూరు, బిలాసపూరు, జబల్‌పూరులలో పరిస్థితి చాలా అసంతృప్తికరంగా వున్నది. సూటికి 10 నుంచి 15 వరకు హాజరయారు. బొంబాయిలో కూడా ఏమీ బాగుండలేదు. ఆంధ్రలో విజయవాడ, విశాఖ, మినహా మిగతాచోట్ల పరిస్థితి బాగానేవున్నది."

భీమవరంలో మామూలుస్థితి

సమ్మెదారులం దరూ పనులలో చేరారు. స్థానిక పోలీసు అధికారుల కృషివల్ల నిన్న సమ్మెచేసిన 80 మంది తంతి తపాలా ఉద్యోగులు, 19 మంది టెలిఫోన్ ఉద్యోగులు నేడు పనిలో చేరారు. మనీ ఆర్డర్లు, సేవింగ్స్ అకౌంట్సూ మినహా తపాలా ఆఫీసులు మామూలుగా పనిచేస్తున్నవి. టెలిఫోన్ ఎక్స్ఛేంజికూడా మామూలుగా పనిచేస్తున్నది. నిన్న పనిచేసిన వలంటీర్లు నేడు ఉపసంహరించబడ్డారు.

(స్వ. వి.)

కాంగోకు సైనిక సహాయం

అమెరికా నిరాకరణ

వాషింగ్టన్, జులై 18: కల్లోలానికి గురయిన కాంగోలో శాంతి భద్రతలు కాపాడటానికి, సమితి దళాలలో భాగంగా సైనికులే అమెరికా సైన్యాలను పంపకపోతే విశాఖపోలీసులే నిర్వహించుకున్నట్లు అధికారవర్గాలద్వారా తెలిసింది.

విదేశాంగ కార్యదర్శి హెడ్‌క్వార్టర్లో రోజల్లా సమాలోచనలు జరిపిన తర్వాత ఆయన ఈ నిర్ణయానికి వచ్చారట.

కాంగోకు సమితి బలగంలో భాగంగా అమెరికన్ సైన్యాలు పంపితే, రష్యాకూడా తన సైన్యాలను పంపనివ్వాలని పట్టుబడుతోందని, అందుకే ఈ నిర్ణయానికి వచ్చారని తెలిసింది.

మ



కెనడా హైకమిషనరు శ్రీ జి. ఆర్. పాల్స్ ఈ నెల 9 వ తేదీన ప్రధాని శ్రీ నెహ్రూను దర్శించారు.

"ప్రభుత్వాన్ని పడగొట్టడం సమ్మె ఉద్దేశ్యం కానేకాదు"

నెహ్రూ విమర్శకు ఆల్వారిస్ జవాబు: సమ్మె విరమించేదిలేదని స్పష్టీకరణ

బొంబాయి, జూలై 12: "కేంద్ర ప్రభుత్వోద్యోగుల ఆర్థికపరిస్థితి బాగు పరచుకోవడమే సమ్మె ముద్దేశ్యము. ఈ ఉద్దేశ్యాను ట్రేడ్ యూనియన ఉద్దేశానికి లోబడివదేప్ప ప్రధానిగారు నెహ్రూ చేస్తున్నట్లు ప్రభుత్వ అధికారాన్ని పడద్రోసేందుకు సమ్మె ముద్దేశించబడలేదు అని సమస్త కార్యాచరణసంఘం కార్యదర్శి శ్రీ పీటర్ అల్వారిస్ పత్రికా విలేకరుల సమావేశంలో అన్నారు.

"లడాక్, అస్సాం, మణిపూర్, త్రిపురాలలోని కేంద్రప్రభుత్వ నిబ్బందిని, నీటిసప్లయి, విద్యుత్ మొదలైన అవసర శాఖలలోని ఉద్యోగులను సమ్మెనుండి మినహాయించాము. ప్రభుత్వ అధికారాన్ని పడద్రోయటం సమ్మె ఉద్దేశ్యమైతే ఈ మినహాయింపు ఎందుకు చెస్తామన్న విషయం ప్రధాని గమనించినట్లు కనపడదు. ప్రధాని నెహ్రూ లాంటి శ్రమశుఖులు సమ్మె సివిల్ అధికారాన్ని పడద్రోసేందుకు ఉద్దేశింపబడినదనడం నిర్దయాత్మకమైన విషయం.

ప్రభుత్వం కనీసవేతన సూత్రాన్ని అంగీకరించనంత సూత్రానే కార్యాచరణసంఘం దానిని వదలిపెట్టింది. ప్రభుత్వం విషయంలో ఆశ్చర్యకరంగా రాజీ ప్రయత్నించాము. కోరికలు తగ్గించుకున్నా సమ్మెను ఆణచేయ ప్రభుత్వం నిరోధచర్యలు అనుసరిస్తున్నది.

సమ్మె ముద్దేశ్యాన్ని ప్రభుత్వం విపరీతంగ తీసుకున్నది. మా ఉద్దేశ్యము, ఉద్దేశ్య సాధనాలు పరిమితము. ప్రభుత్వంకు అపరిమితమైన అధికారముంది. చాలామంది కార్యాచరణసంఘం నాయకులను ప్రివెంటు డెటెన్షన్ క్రింద అరెస్టుచేసింది. ఏప్రభుత్వము కూడా ఇలాంటిచర్యలు తీసుకోలేదు.

సమ్మె విరమించేదిలేదు

"బొంబాయిలో కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె జయప్రదమైనది. పడమటి కేంద్ర రైల్వేలలోని కొన్ని సబర్బన్ రైళ్ళు మాత్రము నడుస్తున్నవి" అని శ్రీ అల్వారిస్ చెప్పారు. సమ్మె తీవ్రత రేపుసాయంత్రానికి తెలుస్తుందన్నారు. రెండుదినాలు సమ్మె జరిగిన తర్వాతనే రజాణా వార్తాశాఖల నిర్వహణ పూర్తిగా నిల్చిపోవడం ప్రభుత్వ కార్యకలాపాలు నిలచి ఆగటం జరుగుతుందన్నారు.

రాజీ ప్రయత్నాలేమైనా ఉన్నయా అని అడుగగా ఏమీలేవు. చాలామంది కార్యాచరణ సంఘం నాయకులు అరెస్టు చేయబడ్డారు. ప్రాంతీయ సంఘాల నాయకులకు సమ్మెను కొనసాగించేందుకు అధికారమున్నది" అన్నారు.

సమ్మెనుగురించి శ్రీ అశోకమెహతా చేసిన ప్రకటనను గురించి అడుగగా దేశంలో అత్యవసరపరిస్థితి ఏర్పడినందున శ్రీ మెహతా తన విదేశపర్యటనను తగ్గించుకొని భారతి దేశానికి తిరిగి వచ్చారు అన్నారు. శ్రీ మెహతా ఈ సంకటస్థితిని పరిష్కరించేందుకు తన సుహృద్భావాన్ని వినియోగిస్తారని నా వ్యక్తిగతమైన నమ్మకము. కాని ఆయన ఏమి ప్రతిపాదిస్తారో నాకు తెలియదు. అన్నారు.

సమ్మె విరమించట మంటూలేదు సమ్మె జరిగి జయప్రదము కావలసిందే అన్నారు.

బొంబాయిలో బెత్తం దెబ్బలు

బొంబాయి, జూలై 13: ఇవాళ మధ్యాహ్నం బొంబాయి పోలీసులు పరేల్ లోని రైల్వేవర్క్ షాపులో ప్రవేశించి, అక్కడ అల్లరిచిల్లర పనులు సాగిస్తున్న వారిని లేమెబెత్తాలతో కొట్టి చెదరగొట్టారని అధికారవర్గాల ద్వారా తెలిసింది.

ఈ దెబ్బలవల్ల ఒకడుగాయపడ్డాడు. అతనిని రైల్వే ఆస్పత్రిలో చేర్చారు. ముగ్గురిని అరెస్టు చేశారు.

సమ్మెలో చేరకుండా పనిలోకి వస్తున్నవారిని, సమ్మెదారులు, మరికొందరు బయటజనం తన్నడానికి సిద్ధపడగా పోలీసులసహాయం అర్థించారు. పోలీసులు వెళ్ళి కల్పించుకొన్నారు.

రైల్వే వర్క్ షాపుచుట్టూ, ఎలిఫిన్ స్టన్ రోడ్డు, ప్రాంతంలోనూ, పోలీసులు కాపలా కాస్తున్నారు. మాటుంగా ప్రాంతాలలోనూ సెంట్రల్ రైల్వే వర్క్ షాపువద్ద, పోలీసు బందోబస్తు బాగాఉంది.

వివిధ వర్క్ షాపులలోని కార్మికులు ఒక సందర్భంలో పనిముట్లు క్రిందపడేసి పని మానారని, ఇతరులకుకూడా పని చేయ నివ్వలేదని, ఒక పోలీసుఅధికారి చెప్పారు.

నిన్నటికన్నా ఎక్కువమంది ఇవాళ సకాలంలో ఆఫీసులకు వచ్చారు. వగరంలో అన్నిచోట్లా పోలీసు బందోబస్తుగట్టిగా ఉంది.

విద్యుచ్ఛక్తి సౌకర్యాలు

అత్యవసర శాఖలని కేంద్ర నిర్ణయం

న్యూఢిల్లీ, జూలై 13: దేశంలో ఎవరు నడిపిస్తున్నవి అయినా సరే, అన్ని విద్యుత్ సరఫరా సౌకర్యాలు అత్యవసర శాఖలుగానే పరిగణింప బడగలవని కేంద్ర ప్రభుత్వం నేడు ప్రకటించింది.

విద్యుదుత్పత్తి కర్మాగారాలకు, స్టోరేజి కేంద్రాలకు గూడా ఇది అనువర్తిస్తుంది

రాజమండ్రిలో 9 మంది అరెసు

రాజమండ్రి, జూలై 12: తపాలా శాఖలో మూడవ తరగతి ఉద్యోగులు మరికొంతమంది నేటిమధ్యాహ్నం పనిలోకి వచ్చారు. తపాలా పనివారి విధులను మునిసిపల్ బిల్లు కలెక్టర్లు నిర్వహిస్తున్నారు. పనిలో చేరమని మరికొంతమందికి కాంగ్రెసువారు సద్బోధచేస్తారు.

ఇంతవరకు శ్రీయుతులు ఎస్. ఎ. మజీద్, గంగయ్య రామారావు, రామయ్య, వి. వి. రమణ, ఆర్. సూర్యనారాయణ (రైల్వే యూనియన్‌వారు) నిహెచ్. సుబ్రహ్మణ్యం, డి. శంకరరావు, కె. వి. దుర్గయ్యశాస్త్రి, ఇ. డి. వి. సూర్యం (తపాలా యూనియన్ వారు) గార్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరికొందరిని కూడా తీసుకోగలరని తెలుస్తున్నది. (స్వ. వి.)

కాకినాడలో సమ్మె వైఫల్యం

స్థానికంగా నేటి మధ్యాహ్నం నుంచి కేంద్ర ఉద్యోగుల సమ్మె విఫలం కావడం ప్రారంభించింది. తపాలా శాఖలో సమ్మె చేసిన పెక్కుమంది మధ్యాహ్నం పనిలోకి వచ్చారు. టెలిగ్రాఫ్ శాఖ వారంతా వచ్చారు.

అరెస్టు అయినట్లు చెప్పబడిన శ్రీ కె. ఎస్. ఎన్. రావు నేడు విడుదల చేయబడ్డారు. తపాలా బట్వాడా విధులను మునిసిపల్ బిల్లు కలెక్టర్లు నిర్వహించారు. మద్రాసు మెయిల్ సకాలంలో ఇక్కడికి చేరింది.

రమతాల పరిమితి బిల్లు

శాసనపరిషత్తులో విమర్శ

("ఆంధ్రభూమి" ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 13: ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్‌లో ఇవాళ శాసనసభ ఆమోదించిన కమతాల గరిష్ఠ పరిమితిబిల్లుపై చర్చ జరిగింది. సభకు శ్రీ మూడపాటి హనుమంతరావు అధ్యక్షత వహించారు.

శ్రీ ఎ. లక్ష్మీనరసింహారెడ్డి చర్చను ఉపక్రమిస్తూ కుటుంబ కమతనిర్ణయానికి బిల్లులో ప్రతిపాదించిన ప్రాతిపదికలన పరిమితి పెరుగగలదని అన్నారు.

"తెలంగాణాలో 17 నుంచి 20 లక్షల యకరాలు రక్షిత కాలువ జార్ల క్రింద వుంది. ఈ బిల్లులో వారికి యాజమాన్యం సంక్రమింపజేసే మరుగు ఏమీలేదు. బిల్లు కేవలం గట్లు రుసుము వ్యవహారంగా భూస్వాములకు అనుకూలముగా వుంది" అని శ్రీ నరసింహారెడ్డి అన్నారు.

శ్రీ వి. పురుషోత్తం (స్వతంత్ర) ఈ బిల్లు పక్షపాతముగా వుందనీ, వ్యక్తి ప్రోత్సాహమును నశింప జేసేదిగావుందనీ అన్నారు.

శ్రీ ఆర్. రామలింగ రాజు (కాంగ్రెసు) ఆలస్యమైన వ్యవసాయ వార్త కోర్కెలను నెరవేరుస్తున్నందుకు ప్రభుత్వాన్ని అభినందించారు. మార్కెటు ధర ప్రకారం భూస్వాములకు పరిహారం ఏర్పాటు చేయాలన్నారు.

శ్రీ యం. సుబ్బారెడ్డి (కాంగ్రెసు) భూములను ముక్కచెక్కలు చేయటం ఈ బిల్లు ఉద్దేశ్యం కాదనీ, సామ్యవాద పరిశీ సమాజ స్థాపన ఈ బిల్లు లక్ష్యమన్నారు.

శ్రీ బాపనయ్య (కమ్యూనిస్టు) ఈ బిల్లు వలన రైతుల భూమి దాహం తీరదనని చెప్పారు.

శ్రీయుతులు టి. రాఘవదాసు, జి. వెంకటశేష శాస్త్రి కూడా మాట్లాడారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కమతాల పరిమితి బిల్లు ఢిల్లీలోవున్న వ్యవసాయదారులు కొనట్టివారి పట్ల మాత్రమేనని వ్యవసాయదార్ల వర్గాన్ని తుడిచిపెట్టటమే వీరి లక్ష్యమని శాసన పరిషత్‌లో స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ చీకటి పరశురాంనాయుడు నిన్న బిల్లుపై చర్చ సందర్భంలో అన్నారు.

శాసనసభ ఆమోదించిన విధంగా బిల్లును సభవారు పరిశీలించటం ప్రారంభించారు. అంతకుముందు కమ్యూనిస్టు సభ్యులు సభనుంచి నిష్క్రమించారు. చర్చలో పాల్గొనలేదు. చర్చకూడా ఆసంపూర్తిగా జరిగింది.

బిల్లుకు సూత్రాలు ఏవీలేవని ఇది నిజాదాల కాలంనాటి కాలువకు అని, బంగారుగ్రుడ్లు పెట్టే గుసు ఇది కుక్కలుగా కరుకుపుండని శ్రీ పరశురాంనాయుడు విమర్శించారు. ఇది ఎవరికీ లాభదాయకంకాదని కనుక దీన్ని పునఃసంహరించి 1962 ఎన్నికల్లో ప్రజల తీర్పుకు వదలాలని సూచించారు.

స్వతంత్రపార్టీ ఉపనాయకుడు శ్రీ యం. వి. శాస్త్రి బిల్లుపై చర్చను ప్రారంభిస్తూ ఈబిల్లు చాలా అన్యాయమైనదని అధికార పక్షంవారు వచ్చే ఎన్నికల్లో వోట్లు సంపాదించు కునేందుకు ముద్దేశించినట్టిదని అన్నారు. ఇది ఎవరికీ లభించకపోగా, రాష్ట్రంలో చిక్కు పరిస్థితులను సృష్టించగలదని చెప్పారు. పైగా న్యాయశాస్త్రరీత్యా కూడా ఇది చెల్లకపోవచ్చని ఇది కేవలం ఒక వర్గాన్ని దృష్టిలో వుంచుకుని పక్షపాతంతో రూపొందించినట్టిదని విమర్శించారు. భూదాహం తీర్చబోగా, ఎక్కువచేస్తుందని, ఉత్పత్తి పెరగటానికి అవరోధమని అన్నారు.

శ్రీ పాచ్. కె. సెర్వాణీ మాట్లాడుతూ రెండేండ్లుగా పరిశీలనాసంఘం బాగా ఆలోచించి తయారు చేసిన బిల్లును తాము సమర్థిస్తున్నామన్నారు. ఇది పేట్లబోసం ఎత్తుగజేవన్న వాదనను నిరాకరించారు.

శ్రీ యం. వి. కృష్ణారావు ప్రసంగిస్తూ, సహకార వ్యవసాయంగురించి ప్రభుత్వం అవసరంగా ఎక్కువ ఆశలు పెట్టుకోరాదన్నారు.

ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి బిల్లును ప్రతిపాదిస్తూ, ఇది రైతులకు బాధాకరమన్నారు. మిగులభూమి పేదలకు పంచుతామని, న్యాయమైన పరిహారం నిర్ణయించామనీ వివరించారు. సవరణలేకుండా బిల్లును ఆమోదించాల్సిందిగా కోరారు.

తమవాత సభను నేటి ఉదయం 10 గంటలవరకు వాయిదా వేశారు.

పెనాల్టీల బెడద తొలగిపోవాలి

పశ్చిమ గోదావరిజిల్లా రాజకీయ బాధితుల సంఘం విజ్ఞప్తి

భీమవరం, జూలై 10: భీమవరం, నర్సాపురం తాలూకాలలో రాజకీయ బాధితులకు యిచ్చిన భూములలో, లోగడ సాగుచేసినవానికి, సాగుచేయనివానికి విధించిన పెనాలిటీలురద్దుచేయాలని జిల్లారాజకీయ బాధితుల సంఘం తాలూకాలవారీగా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నది. దానిఫలితం ఇంతవరకు కనిపించనందుకు విచారం ప్రకటిస్తూ, ఈ పెనాలిటీలరద్దు ఉత్తరువులు త్వరలో పంపించాలనికోరుతూ శ్రీ గోకరాజు శ్రీ రామరాజు అధ్యక్షతన జరిగిన జిల్లా రాజకీయబాధితుల సంఘం కార్యనిర్వాహకవర్గం తీర్మానించింది.

తాలూకా కాంగ్రెసు భవనంలో జరిగిన ఈ సమావేశంలో శ్రీయుతులు గాదిరాజు విశ్వనాథరాజు, ముదిగంటి జగన్నాథశాస్త్రి, భూపతిరాజు బాపిరాజు పాల్గొన్నారు.

జిల్లా రాజకీయబాధితులకు యిచ్చిన భూములు ఆయకట్టులో చేరలేదనే కారణంతోను, సాగుదార్లు సకాలంలో నీటి దరఖాస్తులు పంపుకోనలేదని, ఆ సాగుదార్ల మీద 20 రెట్లువరకు పెనాలిటీలు విధించారు. నీటి దరఖాస్తులు ప్రతి ఫసలీలో జనవరి 15 వ తేదీలోగా పంపుకోవాలని రాజకీయ బాధితులకు తెలియదని వివరిస్తూ, జరిగిన పొరబాటును గమనించి పెనాలిటీల రద్దును ఈ కార్యవర్గం కోరింది. రాజకీయ బాధితుల పిల్లలకు విద్యాసౌకర్యాలనుకూడా కోరారు. (స్వ. వి.)

నర్సాపురం తాలూకా వ్యవసాయకూలీల అభ్యర్థన

పాలకొల్లు, జూలై 10: తాడంపత్సరం బంజరు భూములకు విధించిన పెనాల్టీలు రద్దు చేయాలని నర్సాపురం తాలూకా వ్యవసాయ కూలి కాంగ్రెసు కార్యకర్తలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై ప్రభుత్వం పద్దప రాయబారం పంపడానికి శ్రీయుతులు దాసరి పెరుమాళ్లు (ఎం. ఎల్. ఏ), జేనియల్, కె. కృష్ణమూర్తిలను ఒక సంఘంగా ఎన్నుకొన్నారు.

పాలకొల్లు శ్రీ అడ్డీపల్లి వారి చత్రం ఆవరణలో నర్సాపురం తాలూకా వ్యవసాయ కూలి కాంగ్రెసు కార్యకర్తలు శ్రీ దాసరి పెరుమాళ్ళు అధ్యక్షతన సమావేశమయ్యారు. జిల్లా సంఘం అధ్యక్షులు శ్రీ కె. యస్. జేనియల్ స్మితి ప్రారంభోత్సవం చేశారు. తాలూకా అన్ని గ్రామాలనుంచి వచ్చిన 230 మంది ఈ సమావేశంలో పాల్గొన్నారు. తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ భూతిరాజు గోపరాజు, కార్యదర్శి శ్రీ మరుపు వెంకటనారాయణ, మండలి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పోళ్ల నరసింహారావు, శ్రీ శిష్టా సుబ్రహ్మణ్యం, తాలూకా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ చేగొండి హరిబాబులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. శ్రీ తాడి వెంకట్రావు అభివందనాలతో సభ ముగిసింది.

జనరల్ మేనేజర్లకు జగజీవనరాం అభినందన

న్యూఢిల్లీ, జూలై 12: భారత రైల్వేలమంత్రి శ్రీ జగజీవనరామ్ నేడు వివిధ రైల్వే మండలాల జనరల్ మేనేజర్లనూ, వారి సహకారులను సమ్మె ప్రారంభమయినా రైళ్ళు నడుస్తున్నందుకు అభినందించారు.

కౌలుదారీ బిల్లు

పంట పంపిణీ 60: 40 నిష్పత్తిలో ఉండాలని పార్టీలో కొందరి సూచన

హైదరాబాద్, జూలై 13: కౌలుదారీ బిల్లులో కౌలుదారు, భూస్వాముల మధ్య పంట 60:40 వుండాలని శాసనసభా కాంగ్రెసు పక్ష సభ్యులలో అనేకమంది భావిస్తున్నారు. జూలై 15 నేడీ బిల్లు శాసన సభముందుకు వస్తుంది.

పార్టీ నాయకుడు శ్రీ బూరుగుపల్లి నరసింహయ్య అధ్యక్షతన జూలై 11 న జరిగిన పార్టీ సమావేశంలో కొంతమంది సభ్యులు భూస్వామికి 25% పంట నిర్ణయించటం అన్యాయంఅనిఅన్నారు. శిస్తులను కూడా భూస్వామి చెల్లించుకోవలసి వున్నందున కనీసం 40% నిర్ణయించాలన్నారు. మరి కొందరు బిల్లులో ఏర్పాటుచేసిన 25-75 పాలుపాటును బలపర్చారు.

పరిమితుల బిల్లు వలెనే కౌలుదారీ శాసనము విషయంలో తొందరపడటం మంచిదికాదని సభ్యులు భావిస్తున్నారు.

ఇంకా యీ బిల్లుపై చర్చ పూర్తి కాలేదు.

కలకత్తా వద్ద పరిస్థితి

కలకత్తా, జూలై 13: కలుసరు శాసనసభ్యులు సహా, సుమారు ఇప్పటికి 500 మంది అరెస్టయినారు.

సమ్మెదార్లు వివిధ ప్రాంతాలలో రైళ్ళ అటకాయించినట్లు కొన్ని చోట్ల డ్రైవర్లను కొట్టినట్లు వార్తలు అందాయి. పోయుధబటుల సహాయంతో సెల్దా, బారాక్ పూర్ నుంచి కొన్ని సెక్షన్లలో రైళ్లు నడపడానికి తూర్పు రైల్వే అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

బారా, సెల్దా సెక్షన్ మధ్య రోజూ 6 లక్షల మంది ప్రయాణం చేసేవారు కాని నిన్న వందమందికన్నా ఎక్కువ ప్రయాణం చేయలేదని, ఈ ఉదయం బారానుంచి బండెల్‌కు ఒకేఒక బండి వెళ్ళకలిగింది. సెల్దానుంచి అసలు బస్సేవి బయలుదేరనేలేదని కార్మిక సంఘం కార్యదర్శి అన్నారు.

'ఏడు నెలలుగా జీతాలు లేవు'

విద్యా మంత్రికి అల్వాల్ కళాశాల అధ్యాపకుల వినతి

హైదరాబాద్, జూలై 18: ఏడు నెలలుగా జీతాలు ముట్టని తమకు నిరశనవ్రతమే శరణ్యమని అల్వాల్ కేంద్ర సాంప్రదాయ సంస్కృత కళాశాల ప్రధాన అధ్యాపకుడు, ఇతర అధ్యాపకులు విద్యా మంత్రిని దర్శించి మొరపెట్టుకున్నారు.

కేంద్ర ప్రభుత్వము ఇచ్చే విరాళము త్వరగా తెప్పించి తమకు కృతి కల్పించాలని ప్రార్థియపడ్డారు. అర్థ విద్యను బోధించే అధ్యాపకులకుఇప్పుడు చూపిస్తున్న నిరాదరణ తగదని విన్నవించారు. 80 ఏండ్లుగా కళాశాలను నిర్వహించిన శ్రీ శఠగోప రామానుజాచారి తమ ప్రధాన అధ్యాపక పదవికి రాజీనామా ఇచ్చారు.

ఒరిస్సా

ఒరిస్సాలో కార్యాలయాలు అన్నీ సక్రమంగానే పనిచేస్తున్నాయి. సమ్మె పాక్షికంగా జరిగింది. చాలచోట్ల ఆటలు సమ్మె జరుగనేలేదు.

ఆంధ్రప్రదేశమంతట విజయధంకామ్రోగించుచున్న జయప్రదమైన 3వ వారము

గంటల పంచాంగం

కార్యదినామ సం॥ ఆషాఢ బ॥ సప్తమి 1960 సం॥ జూలై 15 శుక్రవారం
సు॥ నక్షత్రమి ప. 1-41 రేవతి రా. 2-5 తెల్లవారు ప. 1-54 ల 8-31 లకు.
బ॥ అష్టమి జూలై 16 శనివారం శ॥ అష్టమి ప. 1-37 అశ్విని రా. 2-44 రా. పర్యం 10-37 ల 12-16 లకు.

ఆంధ్రపత్రిక

ఒకరోజేమని యొనరించిన
పకపక యత్రియము తన మనంబున కగు దా
పొరుంబడ నది సేయవలికి
జేయుటయు పరమధర్మవిజయము కిర్లన్
(మహాభారతము)

కార్యదినామ సం॥ ఆషాఢ బ॥ సప్తమి శుక్రవారం

కార్పొరేషన్ల విలీనం

హైదరాబాదు, సికింద్రాబాదు నగరపాలకసంఘాలను విలీనంచేసే ఉద్దేశంతో ప్రభుత్వం తెచ్చిన బిల్లును శాసనసభ ఆమోదించింది. అయితే ఈ యేర్పాటుకు కొంతమంది వ్యతిరేకించారుగాని అందులో అర్థం లేదు. ఒకదాని సరసను ఒకటిగా రెండు నగరాలు వుండగా, ఆ రెండింటికీ అవినాభావసంబంధం వుండగా, వాటిని కలిపి ఏకనగరంగా పరిగణించి వ్యవహరించడంలో తప్పేమీ లేదు. నిజానికి ఇది ఎప్పుడో జరిగివుండవలసినది. ఇప్పటికైనా ఇది జరుగుతున్నందుకు అంతా సంతోషించవలసిందే.

పూర్వం ఈ రెండు నగరాలు వేరువేరుగా వుంచుతూ వచ్చినందుకు రాజకీయపరంగా చాలా వున్నవి. హైదరాబాదునగరం నిజాం అధీనంలో వుండగా, సికింద్రాబాదు బ్రిటిష్‌వారి అధీనంలో వుండేది. బ్రిటిష్‌వారి సైనిక కట్టడాలు, కార్యాలయాలు సికింద్రాబాదు నమీపంలో వున్నందువల్ల ఈ ఏర్పాటు అప్పుడు జరిగింది. అయితే, ఆ తర్వాత నిజాంప్రభుత్వం సికింద్రాబాదును బ్రిటిష్‌వారి వద్దనుంచి కొన్నది. కాని బ్రిటిష్‌వారితో చేసుకున్న ఏర్పాట్ల మేరకు ఈ నగరాన్ని ప్రత్యేక ప్రతిపత్తితో చూస్తూ వచ్చింది.

దేశానికి స్వాతంత్ర్యం రావడంతోను, ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డంతోను ఈ ఏర్పాటు పూర్తిగా అర్థం లేనిది, అనవసరమైనది, అయిపోయింది. పనికి మాలిన రాజకీయ తంత్రాలకు, అధికార విజృంభనలకు తప్ప మరో అందుకు ఈ ఏర్పాటు పనికి రాకుండా వుంది. అంతేకాక ఈ రెండు నగరాలు వేరువేరుగా వున్నందువల్ల ఏ ఒక్కటీ కూడా "ప" తరగతి నగరాలు పొందుతున్న సహాయాన్ని, సౌకర్యాలను పొందలేకపోతున్నాయి. ముఖ్యమంత్రి అన్నట్లు ఇప్పుడు ఈ రెండు నగరాలను విలీనంచేయడంవల్ల ఆంధ్రరాజధాని భారతదేశంలోని పెద్ద పట్టణాలలో ఒకటిగా గణనకు రావడమేగాక రాజధాని భవిష్యదభివృద్ధికి కూడా దోహదకారి కాగలదనే ఆశించడానికివీలు కలుగుతున్నది.

ఈ నగరాలను విలీనం చేయడంవల్ల సికింద్రాబాదు పౌరులకు ఏదో నష్టం వాటిల్లుతుందనేమాట అర్థంలేనిది. హైదరాబాదులో ముగికవాడలు, సందులు అధికంగా వున్నమాట నిజమే అయినా, సికింద్రాబాదు అంతా పారిశుద్ధ్యంతో వున్నదనడానికి ఆస్కారాలు అంతగా లేవు. కొన్ని కొన్ని సందులు సికింద్రాబాదులో అతి గలీజుగా వున్నవి లేకపోలేదు. అయితే, ఒక పాతపట్టణానికి, కొత్త పట్టణానికి వున్న తేడా ఈ రెండు పట్టణాలలోను గోచరిస్తుంది. మద్రాసువంటి పట్టణాన్ని తీసుకుని చూచినా, పాతపట్టణానికి కొత్తపట్టణానికి మధ్య ఈ తేడా స్పష్టంగా కనిపిస్తూనే వుంటుంది. అంతమాత్రంచేత కొత్త పట్టణ ప్రాంతాలకు పాతపట్టణంవల్ల నష్టం కల్గుతుందని ఎవ్వరూ అనుకొనడంలేదు. పైగా నగరం అభివృద్ధికి కొత్త-పాత ప్రాంతాల కలయికి దోహదకారి కూడా అవుతుంది.

ఇప్పుడు ఇక్కడ సికింద్రాబాదు ఏదో దెబ్బ తింటుందన్న భయంకూడా అనవసరమే. సికింద్రాబాదు అనుభవిస్తున్న సౌకర్యాలకు తగురక్షణలు కల్పించగలమని ముఖ్యమంత్రి హామీ ఇస్తున్నారు. పైగా ఈ విలీనంవల్ల ఏదో నష్టం వాటిల్లుతుందన్న భావం కల్గడమే ఆశ్చర్యంగా వుంటున్నది.

బడుగు దేశాలకు సహాయం

అమెరికన్ డెమోక్రాటిక్ పార్టీ విధానం

అధ్యక్షపదవికి కెన్నడీఅభ్యర్థి?

న్యూయార్కు, జూలై 12: డెమోక్రాటిక్‌పార్టీ సమావేశంలో అమెరికా అధ్యక్షుస్థానానికి ఎవరిని పోటీ పెట్టాలనే విషయంలో సెనెటర్ జాన్ కెన్నడీకి ఎక్కువ ఓటిట్టుపడినట్లు తెలుస్తున్నది.

అందువల్ల ఈ పార్టీతరపున ఎవరిని ఉపాధ్యక్షులుగా నిల్పుతారుఅన్న ఆలోచనలుకూడా అప్పుడే బయలుదేరాయి. శ్రీ కెన్నడీ, ఇందుకు సెనెటర్ హంఫ్రీ అంగీకరించగలరని అనుకుంటున్నారు.

అధ్యక్షుపదవికి జరిగే ఎన్నికలలో డెమొక్రాటిక్‌పార్టీ నెగ్గితే, శ్రీ ఎడ్లాయ్‌స్టీవన్‌సన్ విదేశాంగమంత్రిగా నియమించగలరని వదంతిగా వుంది.

డెమొక్రాటిక్‌పార్టీ అధికారంలోకి వస్తే, అమెరికా విదేశీ సహాయ విభాగంలో కొంతమార్పు రావచ్చు. ముఖ్యంగా వెనకబడినదేశాలకు ఈపార్టీప్రభుత్వం సహాయం చేయగలదని వారి ఎన్నికల ప్రణాళికలో వుంది.

విదేశాంగ విధానంలో ఈ పార్టీ జఫర్‌సన్ సూత్రాలను అనుసరిస్తుంది. ప్రపంచంలో కొనసాగుతున్న జాతీయ విప్లవాలను బలపరచడం, విదేశాలలో అమెరికా డబ్బుకోసం అంగలార్చేవారు గాక సరియైనవారిని మాత్రమే పీఠప్రభుత్వం బలపరుస్తుంది.

సైనిక సహాయం విషయంలో ఆల్టే మార్పులుఏమీ వుండవు. అయితే వీలు చిక్కితే ఆయుధాలకుబదులు ట్రాక్టర్లు, బుల్‌డోజర్లు సరఫరా చేస్తారు. సాంకేతిక సహాయం అధికంచేస్తారు.

ఐనుకబడివున్న దేశాల సహాయార్థం దీర్ఘకాలిక పథకాలను వేసుకొని వీగు పనిచేస్తారు.

అమెరికా అధికంగా సహాయంచేసి, ఉద్ధరించవలసిన దేశాలలో భారతదేశం, పాకిస్తానులు ప్రధానమైనవైనట్లు వీరు భావిస్తున్నారు.

బొంబాయికి బాహ్య సంబంధాలు బంద్

కేబుల్, టెలిగ్రాఫ్ తీగెల ధ్వంసం

న్యూఢిల్లీ, జూలై 13: నేటి సాయంకాలం జరిగిన విధ్వంసకాండ ఫలితంగా బొంబాయికి మిగిలిన ప్రాంతాలతో సంబంధాలు తెగిపోయాయి. వార్తా ప్రసారానికి ఒక 'వైర్లెస్' విధానం మాత్రమే పని చేసింది. బొంబాయికి ఇరవైమైళ్ళ దూరంలో వున్న థానావద్ద కేబిల్ లైను ధ్వంసం చేయబడటంతోనూ, కలకత్తా, బొంబాయి టెలిగ్రాఫ్, టెలిఫోను తీగలు నాగపూరువద్ద త్రెంచివేయబడటంతోనూ బొంబాయికి తదితర ప్రదేశాలతో వార్తాప్రసార సంబంధాలు తెగిపోయాయి.

రాత్రి పదకొండు గంటలతరువాత లైను బాగుచేయబడిందని వార్తల ప్రసారం మళ్ళీ ప్రారంభమైనదనీ తెలుస్తున్నది.

ప్రభుత్వ కార్యదర్శి శ్రీ విష్ణుసాహేకేంద్రప్రభుత్వ శాఖలనిర్వహణ, సమ్మె రెండవనాడు చాలఆశాజనకంగావుందనీ తింతి తపాలా, రైల్వేశాఖలు మామూలుగా పనిచేస్తున్నాయనీ అన్నారు. ఎక్కడో కొన్నిప్రదేశాలలో నిర్వహణ సంతృప్తికరంగా కొని, మొత్తిమీద పరిస్థితి చాల మెరుగుగావుంది అని ప్రకటించారు.

16 అరెస్టులు

బుధవారంనాడు దేశవ్యాప్తంగా జరుగుతున్న యీ సమ్మె సందర్భంలో చాల అరెస్టులు జరిగినట్లు తెలుస్తున్నది. ఒక్క కేరళలోనే 980 అరెస్టులు, కలకత్తాలో 500 అరెస్టులు జరిగాయి.

బొంబాయి, కలకత్తాలలోతప్ప తింతి తపాలాశాఖల నిర్వహణ తతిమ్మా అన్ని ప్రదేశాలలోను చాలమెరుగుగా వుంది. రైల్వేల నిర్వహణకూడా బొంబాయి, కలకత్తాలలో జటిలంగావుంది. పశ్చిమ భారతంలో రైళ్ళు నడుస్తూనే వున్నాయి.

డెరెక్టర్ జనరల్ వివరణ

తింతి తపాలాశాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ వి. శంకర్ నేడు ఒక ప్రకటన చేస్తూ, దేశంలోని తింతి తపాలాల నిర్వహణ సమ్మె రెండవనాడుకూడ మొదటిరోజు వలెనే వుందని అన్నారు. టెలిగ్రామ్, టెలిఫోనులు చాలవరకూ నిర్వహించబడినాయని శ్రీ శంకర్ అన్నారు. పనిలోకి వొస్తున్నవారిని బొంబాయిలో నిన్నటికన్నా పెద్దఎత్తున బెదిరించటం జరిగిందనీ బొంబాయిలోని కలాబాదేవీ పోస్టాఫీసువద్ద ఒక స్వచ్ఛంద సేవకుని పొడవటం, మరో ఇద్దరిని పిడికిలితో కొట్టటం జరిగిందనీ వార్తలొచ్చాయని ఆయన అన్నారు. నాగపూరులో కూడా సమ్మె చేయనివారిని భయభ్రాంతులను చేస్తున్నారని వార్తలొచ్చాయి.

ఉత్తరరాష్ట్రాలలో స్థితి

ఢిల్లీ, పంజాబ్, యు. పి., రాజస్థాన్‌లో పరిస్థితి మెరుగుగా వుండటంవల్ల, రిజిస్టర్డు మెయిల్, సేవింగ్సు బాంక్, కోప్ సర్టిఫికెట్స్, ప్రైజ్ బాండ్‌ల విషయంలో విధించిన ఆంక్షలను ఎత్తివేసి శాఖలు పునఃప్రారంభిస్తారనీ, పార్సెళ్లు రిజిస్టర్‌చేయటం, మనియార్డర్లు పుచ్చుకోవటం అనేవి రైల్వే మెయిల్ సర్వీసు పరంగా పునఃప్రారంభం కావటం మీద ఆధారపడి వుంటుందనీ తెలుస్తున్నది.

బీహారులోకూడా పరిస్థితి మెరుగు అవుతూ వున్నదనీ ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగితే బీహారులోవిధించిన పోస్టల్ ఆంక్షలు ఎత్తివేసి భాగుపడిన పరిస్థితి కల ప్రదేశంగా ప్రకటిస్తారనీ తెలుస్తున్నది. బొంబాయి, కలకత్తా టెలిఫోను వర్క్సుపూలలోకూడా పరిస్థితి మెరుగైనట్లు వార్తలందుతున్నాయి కాని బొంబాయి కలకత్తాల పరిస్థితి నిరాశాజనకంగానే కొనసాగ గలదని తెలుస్తున్నది. బొంబాయి బాహ్యప్రదేశాలలో అతిత్వరలో పరిస్థితి మెరుగు కాగలదని అనుకుంటున్నారు.

గుజరాత్ సౌరాష్ట్రాలలో పరిస్థితి సంతృప్తికరంగా పెరిగిందనీ జామ్‌నగర్, రాజకోట జునాగడ్, కచ్ ప్రాంతాలలో తపాలాశాఖలు మామూలుగా పనిచేస్తున్నాయనీ తెలుస్తున్నది. ఆర్. ఎస్. విషయంలో తప్ప అహమ్మదాబాద్ పరిస్థితి నిరాశాజనకంగా వుంది. సూరత్ బ్రోచ్ మొదలైన కేంద్రాలు ఆదుర్దా కలిగిస్తూనే వున్నాయి.

ఒరిస్సాలో పనిలోకివొచ్చిన ఉద్యోగులశాతం 80, 40 కన్నా లేకపోయినా శాఖలు మామూలుగా నిర్వహించబడుతున్నాయి.

రైల్వేల పరిస్థితి

తూర్పు, పశ్చిమ రైల్వేలలోని కొన్నిభాగాలలోతప్ప దేశం మొత్తంమీద రైళ్లు మామూలుగానే నడుస్తున్నాయని రైల్వేబోర్డు సభ్యుడు శ్రీ కృపాల్ సింగ్ తెలియజేశారు. అహమ్మదాబాద్-బరోడా సెక్షన్‌లో ఉద్యోగేతరుల సహాయంతో కొన్నిగూడ్సు బండ్లు బరోడా, అహమ్మదాబాద్ చాల్వర్ స్టేషనులనుండి బయలుదేరదీయబడినాయని శ్రీ కృపాల్ సింగ్ అన్నారు. సెంట్రల్ రైల్వేలో రెండు రైళ్లు రద్దుచేయబడినాయనీ, ప్రయాణీకులకొరతేకాకుండా డ్రైవర్లుసాయుధ రక్షణ కోరటంకూడా దీనికి కారణమనీ తెలుస్తున్నది.

ఉత్తర దక్షిణ రైల్వే మండలాలలో పరిస్థితి క్రమంగా కొనసాగుతున్నది. యే రైళ్ళూ రద్దు చేయబడలేదు.

హౌరా : ఖర్గపూర్

ఆగ్నేయ రైల్వే మండలంలో హౌరా, ఖరగ్‌పూర్ సీవార్ల రైళ్ళు నిర్వహణలో కొంత జటిలత కనిపిస్తున్నది. సివారు బండ్లు నేగాక, నేరుగా పోయేరైళ్ళనుకూడా ప్రదర్శకులు అటకాయిస్తున్నారు.

తూర్పు రైల్వే సాల్డా డివిజన్‌లో పరిస్థితి నిన్నటి మాదిరిగానే వుండటమే కాక అతి కొద్దిరైళ్లు మాత్రమే నడుస్తున్నాయి. హౌరా ప్రాంతంలో బర్ద్వాన్ సెక్షన్‌లో పరిస్థితి మెరుగైంది. బర్ద్వాన్ లోకో కాలనీ విరియాలో ఏర్పడిన ఆందోళన కరపరిస్థితి కారణంగా బర్ద్వాన్ జిల్లా మేజస్ట్రేటు రైల్వే స్టేషన్, లోకోకాలనీ ఏరియాలలో 24 గంటలకాలం కర్ఫ్యూ విధించారు.

ఢిల్లీ - హౌరా రైళ్లు

నిన్న ఢిల్లీ నుండి బయలుదేరిన రైళ్ళు చేసు హౌరా చేరాయి. హౌరా నుండి నేడు ఉత్తరాదికి బండ్లు బయలుదేరాయి. ఉత్తర రైల్వే పరిస్థితి మామూలుగా వుంది. ఈ శాన్య పరిహద్దు రైలు మార్గంలో కొన్ని అవరోధాలు యేర్పడినా వాటికి కారణం అస్సాం గొడవలుకాని సమ్మెకాదు.

నిన్న కొల్పాలుజరిగిన దోపిడీ లోని కర్మాగారాలలో పనిలోకి వొచ్చినవారి శాతం 13 మాత్రమే. పరేల్, మతుంగాలలో నిన్నటి పరిస్థితే కొనసాగింది. గోరక్‌పూరులో 85 శాతం పనిలోకి వొచ్చారు. కుంచరాపరా జమాల్‌పూర్‌లలో 50, 40 శాతము పనిలోకి వొచ్చారు. నిన్నగొడవలు జరిగిన మద్రాస్ పెరంబూరు వర్క్సుపూలో పనిలోకి వొచ్చిన కార్మికులసంఖ్య దిగజారింది.

ఆహారధాన్యాలు, పెట్రోలు, బొగ్గు సంతృప్తికరంగా సరఫరా చేయబడుతున్నాయని శ్రీ కృపాల్ సింగ్ అన్నారు. మొగల్ సరాయి స్టేషన్‌లోకి నిన్న 2200 బాగన్ల బొగ్గుచేరిందనీ-ఇది మామూలుగా రవాణా అయ్యేంతేనని శ్రీ సింగ్ అన్నారు.

విమానయాన పరిస్థితి

కమ్యూనికేషన్స్ మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ ఫిలిప్ దేశంలో తిరిగే విమానాలు, విదేశాలకు బయలుదేరే విమానాలు సక్రమంగా నడుస్తున్నాయని పేర్కొన్నారు. మద్రాసు విమానాశ్రయంలో పనిలోకి వొచ్చినవారి సంఖ్య పెరిగింది. బొంబాయి, కలకత్తాలలో పనిలోనికి వొచ్చినవారిసంఖ్య నిన్నటివలె నేవుంది కాని ఇండియన్ ఎయిర్ ఫోర్సు అధికారుల సహాయంతో విమానాలు క్రమంతప్పకుండా నడుపబడుతున్నాయి.

రక్షణశాఖ కార్యాలయాల పరిస్థితి

దేశంలోని రక్షణశాఖ కార్యాలయాలలో మరికొంత అభివృద్ధికనిపించిందనీ, ఉద్యోగులసంఘాలలో చాలభాగం సమ్మె విరమించాయనీ పనిలోకి రాని సంఖ్య క్రమక్రమంగా తరిగిపోతున్నదనీ వారి రక్షణశాఖ కార్యదర్శి శ్రీ ఓ. పుల్లారెడ్డి అన్నారు. దేశంలోని ఆయుధ కర్మాగారాలన్నీ సక్రమంగా పనిచేస్తున్నాయని రక్షణశాఖ ప్రతినిధి వేరొకరు తెలియచేశారు.

ఆసన్‌సోల్ లమన్య రైళ్ళు క్రమంగా నడుస్తున్నాయి.

బర్ద్వాన్ లోకో కాలనీ విరియాలో ఏర్పడిన ఆందోళన కరపరిస్థితి కారణంగా బర్ద్వాన్ జిల్లా మేజస్ట్రేటు రైల్వే స్టేషన్, లోకోకాలనీ ఏరియాలలో 24 గంటలకాలం కర్ఫ్యూ విధించారు.

ఢిల్లీ - హౌరా రైళ్లు

నిన్న ఢిల్లీ నుండి బయలుదేరిన రైళ్ళు చేసు హౌరా చేరాయి. హౌరా నుండి నేడు ఉత్తరాదికి బండ్లు బయలుదేరాయి. ఉత్తర రైల్వే పరిస్థితి మామూలుగా వుంది. ఈ శాన్య పరిహద్దు రైలు మార్గంలో కొన్ని అవరోధాలు యేర్పడినా వాటికి కారణం అస్సాం గొడవలుకాని సమ్మెకాదు.

నిన్న కొల్పాలుజరిగిన దోపిడీ లోని కర్మాగారాలలో పనిలోకి వొచ్చినవారి శాతం 13 మాత్రమే. పరేల్, మతుంగాలలో నిన్నటి పరిస్థితే కొనసాగింది. గోరక్‌పూరులో 85 శాతం పనిలోకి వొచ్చారు. కుంచరాపరా జమాల్‌పూర్‌లలో 50, 40 శాతము పనిలోకి వొచ్చారు. నిన్నగొడవలు జరిగిన మద్రాస్ పెరంబూరు వర్క్సుపూలో పనిలోకి వొచ్చిన కార్మికులసంఖ్య దిగజారింది.

ఆహారధాన్యాలు, పెట్రోలు, బొగ్గు సంతృప్తికరంగా సరఫరా చేయబడుతున్నాయని శ్రీ కృపాల్ సింగ్ అన్నారు. మొగల్ సరాయి స్టేషన్‌లోకి నిన్న 2200 బాగన్ల బొగ్గుచేరిందనీ-ఇది మామూలుగా రవాణా అయ్యేంతేనని శ్రీ సింగ్ అన్నారు.

విమానయాన పరిస్థితి

కమ్యూనికేషన్స్ మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ ఫిలిప్ దేశంలో తిరిగే విమానాలు, విదేశాలకు బయలుదేరే విమానాలు సక్రమంగా నడుస్తున్నాయని పేర్కొన్నారు. మద్రాసు విమానాశ్రయంలో పనిలోకి వొచ్చినవారి సంఖ్య పెరిగింది. బొంబాయి, కలకత్తాలలో పనిలోనికి వొచ్చినవారిసంఖ్య నిన్నటివలె నేవుంది కాని ఇండియన్ ఎయిర్ ఫోర్సు అధికారుల సహాయంతో విమానాలు క్రమంతప్పకుండా నడుపబడుతున్నాయి.

రక్షణశాఖ కార్యాలయాల పరిస్థితి

దేశంలోని రక్షణశాఖ కార్యాలయాలలో మరికొంత అభివృద్ధికనిపించిందనీ, ఉద్యోగులసంఘాలలో చాలభాగం సమ్మె విరమించాయనీ పనిలోకి రాని సంఖ్య క్రమక్రమంగా తరిగిపోతున్నదనీ వారి రక్షణశాఖ కార్యదర్శి శ్రీ ఓ. పుల్లారెడ్డి అన్నారు. దేశంలోని ఆయుధ కర్మాగారాలన్నీ సక్రమంగా పనిచేస్తున్నాయని రక్షణశాఖ ప్రతినిధి వేరొకరు తెలియచేశారు.

క్షమాపణతో ఉద్యోగుల విడుదల

(1 వ పేజీ తరువాయి)

సంభవించలేదనీ, పోలీసు, రెవన్యూ శాఖలా తగు కట్టుదిట్టాలు చేశాయనీ, లిపాంక్లార్డ్ శ్రీ సూర్యనారాయణ చెప్పారు. అత్యావసర పరిస్థితులలో పని చేయడానికి చెక్కుమంది స్వచ్ఛంద సేవకులు ముందుకువచ్చారని తెల్పారు. తపాలా కార్యాలయంలో మామూలుగా పనులు జరిపించేందుకు పై అధికారుల ఉత్తరువులకోసం ఎదురు చూస్తున్నామని పోస్టుమాస్టర్ శ్రీ మసాన్ చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాలవద్ద ఇంకా పోలీసులు కాపలా కాస్తునేఉన్నారు. బియ్యం రవాణాకు అంతరాయం కలుగలేదు. నిన్న 80 వాగన్ల బియ్యం కేరళకు పంపబడినవి.

గుంటూరులో ఉత్తరాల బట్వాడా

గుంటూరు, జూలై 13: సమ్మె జరుగవచ్చుననే దృష్టితో పట్టణంలో మూసివేసినతపాలా కార్యాలయాల నన్నింటినీ నేటి ఉదయం తెరిచారు. సిబ్బందిలో అధిక సంఖ్యాకులుపనిలోకి వస్తున్నారు. నేటి ఉదయంనుంచి ఇళ్ళవద్ద ఉత్తరాల బట్వాడా చేయిస్తున్నారు. అన్ని తపాలా కార్యాలయాలలోను పరిస్థితులు మామూలు స్థాయికి వస్తున్నాయి. తాడేపల్లి అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్ శ్రీ పి. శ్రీరాములు, మరో 21 మంది సమ్మెలో పాల్గొన్నందుకు అరెస్టు చేయబడ్డారు. వీరిలో 15 మంది ఆ తరువాత హామీ పత్రాలు వ్రాసి ఇచ్చినందువల్ల విడుదల చేయబడ్డారు. బ్రాంచి తపాలా కార్యాలయాన్నిటిలో యథాప్రకారం పనులు ప్రారంభించేందుకు హైదరాబాదునుంచి ఉత్తరువులకోసం తపాలా అధికారులు ఎదురు చూస్తున్నారు. ఒకటి రెండురోజులలో ఈ కార్యాలయాలు పని ప్రారంభించవచ్చు.

తూర్పుగోదావరి జిల్లాలో సమ్మె నిలుపుదల

కాకినాడ, జూలై 13: ఈ జిల్లాలోని కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె ఒక్కరోజుతో ప్రశాంతంగా సమాప్తమైంది. ఇందుకు-ప్రధాన కారణం జిల్లా కలెక్టరు శ్రీ వి. ప్రతాపరెడ్డి, పోలీసు సూపరింటెండెంటు శ్రీ మహేంద్రరెడ్డి, తపాలా కార్యాలయాల అదనపు సూపరింటెండెంటు శ్రీ బులుసు ప్రభాకర్రావు ప్రభృతులు చేసిన కృషే. పిఠాపురం, తుని, అన్నవరంలలో తప్ప, జిల్లాలోని మిగతాచోట్ల గల తింతి తపాలా కార్యాలయాలన్నీ పూర్తి సిబ్బందితో పని చేస్తున్నాయి. కాకినాడలో 11 మంది ఉద్యోగులు, పిఠాపురం తాలూకాలో 34 మంది, అమలాపురంలో 5 గురు అరెస్టు అయ్యారు. వీరంతా సొంత బెయిలుమీద విడుదల అయ్యారు. మొత్తంమీద పరిస్థితి ప్రశాంతంగాను, యథాప్రకారంగాను ఉన్నది. నిన్న కోరు హాలులో జిల్లా కలెక్టరు శ్రీ ప్రతాపరెడ్డి పురజనులకు జిల్లాలోని పరిస్థితులను వివరించారు. పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ టి. రామచంద్రరావు కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలను చూచి వచ్చారు. ప్రజలు ప్రభుత్వాన్ని పూర్తిగా బలపరుస్తున్నట్లు తాము విశ్వసిస్తున్నామన్నారు.

పాలకొల్లు

పాలకొల్లు, జూలై 13: ఆదాయం పన్ను కార్యాలయం, సెంట్రల్ ఎక్సైజ్ కార్యాలయం మామూలు ప్రకారం పనిచేస్తున్నాయి. రైళ్లు నిర్ణీత వేళలకు రాకపోకలు సాగిస్తున్నాయి. తపాలా కార్యాలయంలో మొత్తం 30 మంది ఉద్యోగులలోను 19 మంది పనిలో చేరారు. టెలిఫోన్ ఎక్స్‌చేంజిలో మొత్తం 11 మందికి నలుగురు పని చేస్తున్నారు. మిగతావారు ఈ సాయంత్రం పనిలోకి రావచ్చునని తెలిసింది.

నరసాపురం

నరసాపురం, జూలై 13: తపాలా కార్యాలయంలోని సిబ్బంది అందరు 12 వ తేదీ ఉదయం మామూలు ప్రకారం కార్యాలయానికి హాజరయ్యారు. నిన్న జిల్లా కలెక్టరు శ్రీ సర్దార్ ఖాన్, అసిస్టెంట్ కలెక్టరు శ్రీ మురళీధరరావు, పోలీసు సూపరింటెండెంట్ శ్రీ వెంకటేశ్వరరావు సమ్మె చేస్తున్న ఉద్యోగులను కలుసుకొని, పనిలో చేరవలసిందిగా సలహా ఇచ్చారు. నరసాపురం న్యాయవాది శ్రీ శ్రీపాద లక్ష్మీనరసింహం, శ్రీయుతులు కె. నాగేశ్వరరావు, ఎ. సత్యనారాయణరాజు (జూనియర్), జి. సూర్యనారాయణ, షేక్ జీరాపాషా నేడు పాలకొల్లులో అరెస్టు అయ్యారు.

మని ఆర్డర్లు రిజిస్టర్లు బట్వాడా

(1 వ పేజీ తరువాయి)

ఆలోచిస్తున్నారు. ఈ దృష్టితోనూ నేటి ఈ శాఖలోకూడా సమ్మె చప్పబడిపోయే సూచనలు కనిపిస్తున్నాయని ఆయన వివరించారు.

నెల్లూరు, చిత్తూరు, ఖమ్మం, నల్లగొండ, కరీంనగరం, మహబూబ్‌నగరం, అదిలాబాదు జిల్లాలలో కేంద్రప్రభుత్వం తాలూకు ఏశాఖ ఉద్యోగులు సమ్మెలో పాల్గొనటంలేదు.

సమ్మెను ప్రేరేపించినందుకు అరెస్టు చేయబడిన ఉద్యోగులలో అధికసంఖ్యాకులు, సమ్మెలో పాల్గొనమని వ్రాసి ఇచ్చి విడుదలకావటం గమనింపదగిన విషయం.

సమ్మెలో చేరవలసిందిగా కార్మికులను ప్రోత్సహించిన రైల్వే ఉద్యోగులను పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు. నిన్న 88 మంది అరెస్టు చేయబడ్డారు. వీరిలో జంటనగరాలలో అరెస్టుఅయినవారి సంఖ్య 102 కు పెరిగింది. పౌరవిమాన శాఖలోను తింతి తపాలా శాఖలోను, ఇంకా సమ్మె కొనసాగుతోంది. కాని పెక్కుమంది గుమాస్తాలు మాత్రం పనిలో చేరారు.

సికింద్రాబాదు రైల్వే విభాగంలో మెయిలు, ఎక్స్‌ప్రెస్ ప్యాసింజరు రైళ్లు నిన్న నిర్ణీతవేళలకు రాకపోకలు సాగించాయని అధికార ప్రకటనలెల్పుతోంది. గూడ్సు రైళ్లు మామూలు ప్రకారం ప్రయాణాలు జరిపాయి.

ఈవిభాగంలోని వివిధవర్గాల రైల్వే సిబ్బందిలో సూటికి సుమారు 80 మంది నిన్న పనిలోకి వచ్చారు. కాజీపేట, డోర్నకల్లు, బెల్లంపల్లి, పూర్వ మొదలైన ముఖ్యమైన చోట్లనూటికి నూరు మంది ఉద్యోగులు హాజరయ్యారు. సికింద్రాబాదు ప్రాంతంలోని లాలాగుడా వద్దగల వర్క్సుపూలలోను, సిగ్నల్, టెలికమ్యూనికేషన్స్ వర్క్సుపూలలోను డివిజనల్ కార్యాలయాలలోను మాత్రం చాలా మంది గైరుహాజరయ్యారు.

కార్యాలయాలకు హాజరయ్యే సిబ్బందికి పోలీసు రక్షణ, రవాణాసదుపాయాలు ఏర్పాటుచేయడమైనది. వీరు నివసించే ప్రాంతాలలో పోలీసులు గస్తీ తిరుగుతున్నారు.

బొలారం వద్ద రైలు అటకాయింపు

హైదరాబాదు, జూలై 14: సమ్మె చేస్తున్న కొందరు కేంద్ర ప్రభుత్వోద్యోగులు, శివార్లకు వెళ్లే ఒకరైలు బండిని నిలిపివేసినట్లు తెలిసింది.

పింఛన్ పుచుకున్న డ్రైవరు ఒకరు ఈ రైలు ఇంజన్ నడుపుతున్నారట, సమ్మె దారులు రైలును ఆపి, డ్రైవరును బయటకులాగి పొమ్మన్నారట, తరువాత ఇంజన్‌లోని నిప్పు ఆర్పివేశారు పోలీసులు ఈ సంఘటన పై దర్యాప్తు జరుపుతున్నారు.

సికింద్రాబాదులో 11 మంది రైల్వేకార్మికుల అరెస్టు

హైదరాబాదు, జూలై 14: కేంద్ర ఉద్యోగుల సమ్మెసందర్భంలో సికింద్రాబాదు రైల్వేస్టేషన్ సమీపంలోని పిల్చార్ ఆవరణమీద పట్టణంపోలీసులు దాడిచేసి. అక్కడవున్న 11 మంది రైల్వే కార్మికులను అరెస్టుచేశారు.

ఎరువుల ఫ్యాక్టరీకి రు. 10 కోట్లు ఋణం

శాసనపరిషత్‌లో సంజీవయ్య వివరణ

హైదరాబాదు, జూలై 12: కొత్తగూడెం ఎరువుల ఫ్యాక్టరీ స్థాపనకు మొత్తం 25 కోట్లు ఖర్చవుతుందనీ, ఇందులో రు 10 కోట్లు అంతర్జాతీయ ద్రవ్యనిధివారు ఆప్పుగా ఇస్తారనీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య నిన్న సాయంత్రం శాసనపరిషత్తులో దీనికి సంబంధించిన వివరాలు తెలియజేస్తూ చెప్పారు. శ్రీ జి. బ్రహ్మయ్య ప్రశ్నకు సమాధానమిస్తూ ఇంకా ఇలా అన్నారు.

ఫ్యాక్టరీ స్థాపనకు లైసెన్సు లభించింది. స్థల నిర్ణయం జరిగింది. దానిని స్వాధీనం చేసుకోవటానికి, రైల్వే సైడింగు మంజూరుచేయించి ఇతర వసతులు కల్పించటానికి తగు చర్యలు తీసుకుంటున్నారు. సెప్టెంబరు 30 లోగా యంత్రాలు వగయిరా సరఫరా కాకపోతే పంపాలని ప్రకటించాం. బోర్డు సభ్యుల అధ్యక్షుని ఎన్నిక, అనధికారులను తీసుకోవటం అంతా పరిశీలనలో వున్నది. రాష్ట్రప్రభుత్వం పెట్టే పెట్టుబడికి సేకరణమార్గాలు, ఇతర విషయాలు గురించి కంపెనీ రిజిస్టరయాక నిర్ణయం చేస్తుంది."

ఉర్దూలో బోధనకు శిక్షణ పాఠశాలలు

విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు శ్రీ హెచ్. కె. షేర్వాని ప్రశ్నకు సమాధానమిస్తూ ఉర్దూ మాతృభాషగా గల వారిసంఖ్య చెప్పుకోతగినంతగా వున్న ప్రాంతాలలో అదనంగా శిక్షణ పాఠశాలలో సెలకొల్పడానికి ప్రభుత్వం అంగీకరిస్తుందని చెప్పారు. ఈచందర్భంలో సభవారిముందు వుంచిన సమాధాన ప్రకటనలో ఇలా పేర్కొన్నారు.

"ఆంధ్రలో ఉర్దూ ద్వారా బోధన జరపటంలో శిక్షణ ఇచ్చే పాఠశాలలు పురుషులకు 8, స్త్రీలకు 8, వున్నాయి. తెలంగాణాలో సీనియరు బేసిక్ గ్రేడు శిక్షణ విభాగాలు జూనియరు గ్రేడు, కూడా వున్నాయి. స్త్రీలకు హైదరాబాదులో ఒక సీనియరు గ్రేడువిభాగం, నిజామాబాదులో ఒక జూనియరు విభాగం వున్నాయి."

శ్రీ కె. వెంకయ్యకు ప్రణాళికా మంత్రి శ్రీ రంగారెడ్డి సమాధానమిస్తూ చెంగుమీరూరు కాంగ్రెసు సభల సందర్భంలో ఒక ప్రదర్శన కుంటపం ఏర్పాటుకు రు 21,875 చెల్లించామని తెలిపారు. ఇదిగాక సిబ్బంది రవాణా, ప్రయాణ బత్తెం, వగయిరా కింద రు 94 వేలు చెల్పించినట్లు వివరించారు.

శ్రీ డి. వి. సుబ్బశాస్త్రి, స్త్రీ విద్యామంత్రి బదులు చెప్తూ బస్సు మార్గాలు మంజూరు చేయటంలో సహకార బస్సు రవాణా సంస్థలకు ప్రాధాన్యమివ్వాలని కలెక్టర్లకు సూచించి వుండలేదన్నారు. అ

దక్షిణ రైల్వే

గుంతకల్లు డివిజన్

బహిరంగ ప్రకటన

1960 జూలై 11 వ తేదీ నుండి ప్రారంభమై, రైల్వేలయందంతటా జరుగబోవు సమ్మె ననుసరించి, గుంతకల్లు డివిజనులో, హాస్పిటలునుండి - దొనకొండ వరకున్నూ, అరకోణంనుండి రాయచూరు వరకున్నూ, కొట్టాడినుండి రేణిగుంటవరకున్నూ, రేణిగుంటనుండి గూడూరువరకున్నూ, గుంతకల్లునుండి ధర్మవరము పాకాలవరకున్నూ, హాస్పిటలు మమిళల్లి మరియు కొత్తూరు, బళ్లారి-రాయదుర్గ బ్రాంచీలలోనూ, కాపుదలతో వుంటూన్న లెవల్ క్రాసింగు లన్నియు కాపుదారి లేకుండా వుండిపోవచ్చును. కాబట్టి ఆదారిన పోవువారు, జాగ్రత్తగావుంటూ, సమీపించబోవు రైలుబండ్లను శ్రద్ధతో గమనించి, లెవలుక్రాసింగులు దాటవలెననియు, లెవల్ క్రాసింగులను తమ స్వంత బాధ్యతపైనే ఉపయోగించుకొనగలరనియు ప్రజలందరు గుర్తింపవలసినదిగా హెచ్చరింపబడినది.

బి. జయజయరావు,
డివిజనల్ సూపరింటెండెంటు.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆఫ్ జుడికేచరు, హైదరాబాద్

(అర్జినరీ ఒరిజినల్ సివిల్ జూరిస్‌డిక్షన్)

1956కంపెనీల చట్టము 1 ననుసరించియు జిజిటోల్స్ లిమిటెడ్ చిత్తూరు (లిక్విడేషన్‌లోనున్న కంపెనీ)విషయంలోను

O. P. No. 4/1957

పై ఓ.పి. నెం. 4/1957 లో దాఖలు చేసిన కంపెనీ దరఖాస్తు నెం. 57/1960 మీద 24-6-60 తేదీన ఆంధ్రప్రదేశ్ హైకోర్టువారు జారీచేసిన ఆర్డరు ననుసరించి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అఫీషియల్ లిక్విడేటర్ పైకంపెనీకి చెందిన క్రింద వివరించిన ఆస్తులను మొత్తముగాగాని, క్రింద విభాగించిన యూనిట్లుగాగాని కొనుటకు 1960 ఆగస్టు 10 వ తేదీ సా॥ 4-30 గంటల వరకు ఆఫర్లు దాఖలు చేయగోరుచున్నారు.

విక్రయమునకు గల ఆస్తులు

యూనిట్ I: మద్రాసు-బెంగుళూరు ట్రంకురోడ్డుమీదగల చిత్తూరుజిల్లా, చిత్తూరుతాలూకా, ఇరువరంగ్రామం సర్వే నెంబరు 255/1 ఏ మరియు 2 మెరకభూమిపైగల బిల్డింగు లన్నియు, సర్వే నెంబరు 255/1 ఏ మరియు 2 తాలూకు యు 4-46 సెంట్ల భూమియు

యూనిట్ II: వనస్పతినెయ్యి యంత్రములన్నియు, దాని ఉపకరణములతో

యూనిట్ III: ఆయిల్ ఎక్సుపెల్లర్ యూనిట్ పూర్తిగా స్టోరేజి టాంకులు, అవసరమైన ఉపకరణముతో

యూనిట్ IV: ఒక ట్రాన్స్‌ఫార్మర్

యూనిట్ V: ఫర్నిచరు మరియు లేబరేటరీ ఎక్విప్‌మెంటు.

యంత్రపరికరములు, భూమి, బిల్డింగులు, తేలంపరతులు వగైరా వివరములు కావలసినవారు అఫీషియల్ లిక్విడేటరువారి ఆఫీసునుండి పొందవచ్చును. ఆస్తులను తనిఖీ చేసికొనగోరువారు, అఫీషియల్ లిక్విడేటరువారి యెఱుకతో కాలము నిర్ణయించుకొని తనిఖీ చేసికొనవచ్చును.

బి. లక్ష్మయ్య,
అఫీషియల్ లిక్విడేటర్.
హైకోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్.

ఆఫీసు: నెం. 8-4-854, బర్కట్‌పుర, హైదరాబాద్. ఆంధ్రప్రదేశ్. 4-7-60.

తరచుగా మూత్రవిసర్జన

తరచుగా మూత్రం విసర్జించడం ప్రమాదకరమైన చిహ్నం. అది శరీరతత్వాన్ని ధ్వంసం చేయడమే కాకుండా, రోజురోజుకూ రోగిని మృత్యు సమీపానికి తీసుకువస్తుంటుంది. ఆరంభంలో శారీరకంగా కానీ, మానసికంగా కానీ శ్రమపడడానికి అయిష్టత, నడుం నొప్పి, దృష్టి మాంద్యం, తొడలవద్ద తిమిరి, సర్వసాధారణంగా బలహీనతి మొదలైన లక్షణాలు కనపడుతూవుంటవి. ఈలక్షణాలు గోచరించడంతోనె తగిన చికిత్స చేయకపోతే పుత్తరోత్తరా అమితదాహం, ఆకలి, నోరు గొంతు ఎండుకపోవుట, దురద, కాళ్లలో చల్లటం, బరువు తగ్గడం, శరీరమంతా పోట్లు, కీళ్ల వాతం, కళ్ల పొర, టి.బి.కురుపులు, రాచపుండు తదితరతీవ్ర వ్యాధులకు గురికావలసివస్తుంది. "వీనస్ చారం" బిళ్లలు వాడి, పేలాదిమంది శమనం పొంది మత్యువువాతపడకుండా తప్పించుకొన్నారు. "వీనస్ చారం" బిళ్లలు ప్రాచీన యువానివైద్యసిద్ధాంతంప్రకారం శాస్త్రీయంగా అరుదైన మూలికలతోను, వనస్పతుల సారములతోను స్వాభావికమైన ఔషధములతోను తయారు చేయబడ్డవి. ఈ చికిత్స మొదలుపెట్టిన రెండవ లేదా మూడవ రోజు నుంచే అమితదాహం తగ్గి తరచుగా మూత్రవిసర్జన చేయడం నిలిచిపోతుంది. కొద్దిరోజులలోనే మీకు పనానికిపైగా స్వస్థత చేకూరినట్లనిపించును. "వీనస్ చారం" ఖర్చు తక్కువ. నిరపాయమైనది. తీసుకొనడం సులభం. ప్రత్యేక కఠినపథ్యాలు కానీ, లంఘనాలు చేయవలసిన అవసరం కానీవుండదు. రోగులు పుష్టిపొందుటకై బలవర్ధకమైన వివిధ పదార్థములను భుజించవచ్చును. కోరినవారికి పూర్తి వివరాలు కల సారవ్యతం ఇంగ్లీషులో పంపబడును. 50 బిళ్లల ఖరీదు రు. 6-75 వ. పై. మూత్రమే. ప్యాకింగ్, పోస్టేజి వుచితం.

వీనస్ రిసర్చి లేబరేటరీ(A.P.)
పో. బా. నెం. 587, కలకత్తా.

'సమ్మెను బేషరతుగా విరమించండి'

కేంద్రసిబ్బందికిజాతీయట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుని హితవు

మదురై, జులై 13: కేంద్ర ప్రభుత్వ సిబ్బంది ఇక సమ్మెను బేషరతుగా విరమించి, వేతన నిర్ణయ సంఘ సిఫార్సుల విషయంలో విభేదాలను సంప్రతింపులద్వారా పరిష్కరించుకోవాలని భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ జి. రామానుజం నేడొక ప్రకటన చేశారు.

సిబ్బందిలో అధిక సంఖ్యాకులు ఈ సమ్మెకు అనుకూలురు కాదనేదిఇప్పుడు స్పష్టమై పోయిందనీ, అల్పసంఖ్యాకులు సమ్మె కొనసాగించటం అనుచితమనీ ఆయన అన్నారు.

సంప్రతింపులద్వారా పరిష్కారం సాధ్యం కాకపోతే మధ్యవర్తిత్వం ద్వారా ప్రయత్నించాలనే సిద్ధాంతాన్ని వేతన నిర్ణయ సంఘం కూడా ఆమోదించిందనీ, ఆరీత్యా అది ఒక మార్గం చూపిందనీ, కనుక ఆసిద్ధాంతాన్ని అంగీకరించి, ఆ చరణలో పెట్టటానికి ప్రభుత్వం చేత ఒప్పించి తేలే సిబ్బందికి ఎంతో ప్రయోజనం వుంటుందనీ శ్రీ రామానుజం సూచించారు.

బొంబాయిలో ఇళ్ళకు ఉత్తరాల బట్వాడా

బొంబాయి, జులై 14: విశాల బొంబాయినగరంలో నేటినుంచీ ఉత్తరాలు ఇంటింటికీ బట్వాడా చేయబడతాయనీ, పౌరులు పోస్టాఫీసులకు వెళ్లి తీసుకోనక్కరలేదనీ పోస్టుమాస్టర్ జనరల్ గతరాత్రి ప్రకటించారు.

రిజిస్ట్రేషన్, మనియార్డర్లు, పోస్టల్ ఆర్డర్లు, సేవింగ్సుబ్యాంకు, సేవింగ్సు సర్టిఫికెట్లు మొదలైన వాటికి సంబంధించినవ్యవహారాలు నాందేడు, పర్భని, ఔరంగాబాద్, దక్షిణసతారా, కచ్చి జిల్లాలలోని పోస్టాఫీసులో నేటినుంచీ మామూలుగా జరుగుతాయనికూడా ఆ ప్రకటనలో తెలిపారు.

గవర్నరు శ్రీ త్రిప్రకాశ నిన్న నగరంలోని వివిధ కేంద్రప్రభుత్వ కార్యాలయాలకువెళ్ళి సమ్మె పరిస్థితి ఎట్లా వుంది పరికించారు.

కార్యకరుల అరెస్టు

బొంబాయి, జులై 13: ఇవ్వాళ ఇక్కడ 150 మంది కార్మిక సంఘాల కార్యకర్తలు అరెస్టుఅయారు. దాదాపు అందరినీకూడా అత్యవసరశాఖల నిర్వహణ ఆర్డినెన్సు క్రింద నే అరెస్టు చేశారు. ఈ అరెస్టయిన వారిలో ముఖ్యులు లేవు కార్మిక సంఘం అధ్యక్షుడు శ్రీ జి. ఎస్. కాశే, బి.ఇ.ఎస్.టి. కార్మిక సంఘం కార్యదర్శి శ్రీ పాండే, రైల్వే సంఘర్ష సమితి అధ్యక్షుడు శ్రీ జార్జి ఫెర్నాండెస్, అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎస్. మిరాజ్‌కర్.

బ్రోట్‌లోడిప్యూటీ స్టేషన్‌మాస్టరూ, హెడ్ బుక్కింగుక్లార్కూ మొదలైన 9 మందిని అరెస్టుచేశారు. ఈ స్టేషనులోనూ, షాపులోనూ పనిచేసే వారిలో సుమారు నూటికి 60 మంది ఇవ్వాళ మధ్యాహ్నం వున్నట్టుండి సమ్మె ప్రారంభించారు. సట్లంలో తపాలాశాఖకు చెందినవారిని 5 గురిని అరెస్టుచేశారు. అంకోలేశ్వర్‌లో ఒక సబ్ పోస్టుమాస్టర్‌ను అరెస్టుచేశారు.

పంజాబులో 274 అరెస్టులు

కేంద్రసిబ్బంది సమ్మె ప్రారంభమైన తర్వాత పంజాబులో ఇంతవరకూ 274 మంది అరెస్టుఅయారు. వీరిలో 139 మంది రైల్వేఉద్యోగులు. 89 మంది తపాలాశాఖకు, 70 మంది అక్కౌంటెంట్ జనరల్ ఆఫీసుకూ, 9 మంది రక్షణ సంస్థాపనలలోని పౌరసిబ్బందికీ, ముగ్గురు కేంద్ర ప్రభుత్వ ముద్రణాలయానికీ చెందినవారు. 18 మంది రాజకీయ కార్యకర్తలు.

బీహారులో 290 మంది

బీహారు రాష్ట్రంలో ఈ రెండు రోజులలోనూ మొత్తం290 మంది అరెస్టు అయారు. వీరంతా తంతి తపాలా, రైల్వే శాఖలలో పనిచేసేవారే.

రాజధాని పాట్నాలో కమ్యూనిస్టు ఎం. ఎల్. ఎ. శ్రీ దేవనందన్‌మాహితో, ప్రజాసోషలిస్టు ఎం. ఎల్. ఎ. శ్రీ చంద్రదేవ్ ప్రసాద్‌వర్మ కేంద్ర సిబ్బంది సభలో ఉపన్యసిస్తూండగా అరెస్టు చేయబడ్డారే.

జబ్బల్పూర్‌లో 315

మధ్యప్రదేశ్‌లోని జబ్బల్‌పూర్‌లో తంతి తపాలా సిబ్బందిసంఘం కార్యదర్శి శ్రీ నాగేశ్వరసింగ్ ప్రభృతులు 39 మందిని అరెస్టు చేశారు. దీనితో ఇక్కడ మొత్తం అరెస్టులు 315 అయాయి. వీరిలో 40 మంది స్త్రీలు. మగవాళ్ళను పనిలోకి పోనివ్వకుండా ఆపినందుకు వాళ్ళను అరెస్టు చేశారు.

బికనీర్‌లో 205

144 వ సెక్షన్ ఉల్లంఘించినందుకు ఇక్కడ మరి 205 మందిని అరెస్టు చేశారు. వీరిలో ఇద్దరు కమ్యూనిస్టు కార్యకర్తలు. 14 మంది రైల్వే వర్క్‌షాపు కాలనీలోని స్త్రీలు. 80 మంది తపాలాశాఖ సిబ్బంది. ఇక్కడ ఈ రెండు రోజులలో జరిగిన మొత్తం అరెస్టులు 460.

మండలికి ఫిర్యాదు

విమాన విధ్వంసం: ఐక్ ప్రకటన

న్యూయార్కు, లండన్, జులై 14: జులై 1 కటవ తేదీన అమెరికా సైనిక పరిశీలన విమానాన్ని రష్యా కాపలాని, బుద్ధిపూర్వకంగా పడగొట్టిందని, దీనిపై భద్రతా మండలికి ఫిర్యాదు చెయ్యడానికి అమెరికా సిద్ధంగా వున్నదని అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ నేడిక్కడ ప్రకటించారు.

రష్యాచట్టవిరుద్ధ చర్యలను, బాధ్యతారహితమైన చెదరింపులను భద్రతా మండలిలో అమెరికా జైటపెట్టగలదనికూడా ఆయన అన్నారు.

అమెరికా ఆర్. బి-47 తరగతి పరిశీలన విమానం సోవియెట్ ప్రాంతంపై దురాక్రమణ జరిపినందుకు రష్యా పంపిన నిరసనకు అమెరికన్ సమాధానం నేడు సోవియెట్ విదేశాంగశాఖకు అందజేశారు.

అమెరికా చర్యపై చర్చకు భద్రతా మండలి సమావేశం కావాలని సోవియెట్ ప్రభుత్వంకోరినట్లు న్యూయార్కు నుంచి వార్తలేరింది.

తెలుగులో సమాధానం

శాసన పరిషత్తులో ప్రశ్న: మంత్రి చిక్కు

హైదరాబాదు, జులై 13: నిన్న శాసనపరిషత్తు ప్రశ్నలకాలంలో శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య దారిద్ర్యం, నిరుద్యోగం నివారణకు ప్రభుత్వపథకాలేమిటని అడుగగా మంత్రి శ్రీ పట్టాభిరామారావు ఘనాపాటి పరిశ్రమలు పెట్టారని ఆంగ్లంలో సమాధానమిచ్చారు. శ్రీ బ్రహ్మయ్య దానిని తెలుగులో చెప్పమని అడుగగా విద్యాశాఖమంత్రి తమ సమాధానంలో కొన్ని ఇంగ్లీషు పదాలు వాడుతూ తడుముకుంటూ చెప్పబోయారు.

మంత్రులు తెలుగులో చక్కగా సమాధానాలు చెప్పడానికి ప్రత్యేక తరగతులేవయినా నిర్వహిస్తారా? అంబ్రహ్మయ్యగారు అడుగగా ప్రత్యుత్తరమని రాలేదు.

అంతకుముందు ప్రణాళికామంత్రి తరఫున ఆయన సభలోవుండగా ఆర్థిక మంత్రి ఒక ప్రశ్నకు సమాధానం చెప్పవచ్చునా అనే మీమాంస వచ్చింది. మంత్రివర్గంలో సమష్టి బాధ్యత వున్నదిగనుక ఒక మంత్రి పక్షాన మరో మంత్రి చెప్పవచ్చని ఆర్థికమంత్రి అన్నారు. సభ్యులుకూడా ఒకరికుబదులు మరొకరు ప్రశ్నలు వేయవచ్చునా, అనగా సభ్యులకు సమష్టి బాధ్యత లేదన్నారు. ప్రణాళికా మంత్రి వేరే సభకు వెళ్లి వుద్దేశంతో తమను సమాధానం చెప్పమన్నారని, ఇంతలోనే వచ్చేశారని, తాము ఆయన పక్షాన సమాధానం చెప్పటంలో ఆక్షేపణ లేదనీ ఆర్థికమంత్రి అన్నారు.

అనంతరం ప్రీ-యూనివర్శిటీ, ప్రీ-ప్రొఫెషనల్ కోర్సుల గురించి విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావు శ్రీ యం. వి. కృష్ణారెడ్డికి సమాధానం చెపుతూ వైద్యకళాశాలలకు సంబంధించిన ప్రశ్నకు వైద్య, ఆరోగ్యశాఖల మంత్రిని అడుగమన్నారు. ఇక్కడ సమష్టి బాధ్యత ఏమైంది? అన్న ప్రశ్నకు వైద్యశాఖ మంత్రికే ఆవిషయం తెలుస్తుందని విద్యామంత్రి అన్నారు.

బంజర్ల పంపిణీపట్ల ప్రభుత్వ వైఖరి

శాసనసభలో అనధికార తీర్మానం

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, జులై 13: సాగులాయకున బంజరు భూములను పేద రైతులకు, వ్యవసాయ కూలీలకు పంచటానికి సంబంధించిన ఒక అనధికారి తీర్మానంపై శాసనసభ నేడు అసంపూర్తి చర్చజరిపింది. దీనిని కమ్యూనిస్టు శాసనసభ్యుడు శ్రీ మందడపాటి నాగిరెడ్డి ప్రతిపాదించారు. తీర్మానంలో ఇలా పేర్కొన్నారు:

"సాగులాయకు బంజర్ల పంపిణీలో ఇంతవరకూ ఆంధ్రప్రభుత్వం అనుసరిస్తూ వచ్చిన విధానం ఘోరంగా విఫలమైంది. కనుక వెంటనే పేద రైతులకు, వ్యవసాయ కూలీలకు వారు ప్రస్తుతం సాగు చేస్తున్న బంజర్లకు పట్టాలివ్వాలి. భూస్వాములు ఆక్రమించుకున్న బంజర్లను స్వాధీనం చేసుకోవాలి. ఆక్రమణ జరుగని బంజరు భూములను పేద రైతులకు, వ్యవసాయ కూలీలకు కేటాయించాలి. కొన్ని రకాల బంజరు భూముల కేటాయింపును నిషేధించే వనుకటి ప్రభుత్వపు ఉత్తర్వులన్నీ రద్దుచేయాలి. బంజరుభూములనుంచి మూకపుమ్మడిగా సాగుదార్లను వెళ్ళగొట్టటానికి జారీ చేసిన వుత్తర్వులు రద్దు చేయాలి. ఇట్టి అనుమతిలేని ఆక్రమణదారులపై విధించిన పెనాల్టీలు మాఫీచేయాలి."

బంజర్ల పంపిణీపట్ల ప్రభుత్వం అలక్ష్యంగా వ్యవహరిస్తున్నదంటూ శ్రీయుతులు బి. శంకరయ్య, యస్. వి. కె. ప్రసాద్, ధర్మభిక్షం, పెద్దన్న తీవ్రంగా విమర్శించారు. పేద హరిజనులను, ఇతరులను పెద్దఎత్తున ప్రభుత్వభూముల నుంచి వెళ్ళగొట్టటం జరుగుతోందని, 1959 ఆగస్టులో జారీఅయిన వుత్తర్వులు భూస్వాములకు, క్రింది వుద్యోగులకు చక్కని ఆయుధంగా పనిచేస్తున్నవని అన్నారు.

శ్రీ నాదిలాల ప్రసంగిస్తూ బంజరు సమస్య గత ఆరేళ్లుగా ఆశ్రమిరాశల ఉయ్యాలలో ఊగులాడుతోందన్నారు.

శ్రీ జేములహర్షయ్య, ప్రభుత్వ విధానాలను నిశితంగా విమర్శిస్తూ హరిజనులకు ప్రస్తుత రెవెన్యూ మంత్రి న్యాయం కలిగిస్తారన్నమమ్మకం తమకు లేదన్నారు. కమతాల బిల్లు చూస్తే పరిమితుల నిర్ణయం జరిగాక మిగిలే భూమి ఏమి వుండబోదని శ్రీ రంగారెడ్డి స్వయంగా అంగీకరించారని, కనుక మంత్రి వర్గంలో అభ్యుదయ భావాలు కల అల్లూరి, కొండాలక్ష్మణ్, పిడతల రంగారెడ్డిగారలు గట్టిగా కృషి చేసి మొత్తం 40 లక్షల బంజర్లు పేదలకు పంపిణీ అయ్యేట్లు చూడాలని కోరారు.

శ్రీయుతులు ఎమ్. రాజేశ్వర రావు, జి. సూర్యనారాయణ, కె. పున్నయ్య, మహేంద్ర నాథ్ ప్రభృతులు ప్రసంగిస్తూ శివాయి జమాదారుల బేదఖళ్లు పెద్ద ఎత్తున జరుగుతున్నవని, ప్రభుత్వం వీనిని వెంటనే నిరోధించాలని సూచనచేసే పేదలకు పట్టాలివ్వాలని, సూచించారు. శ్రీ నాగిశెట్టి వెంకయ్య ఈ సమస్యకు తుది పరిష్కారంజరగాలన్నారు. తీర్మానంపై చర్చ రేపు కొనసాగుతుంది.

ప్రజాసేవలో ప్రాణాల అర్పణ

లూధియానా, జులై 13: ఇక్కడికి 12 మైళ్ళ దూరంలో గల కానెజ్ గ్రామంవద్ద గత రాత్రి రైలుమార్గానికి కాపలా ఉండిన ఆగ్రామస్థులు ఇద్దరు ఒక రైలుక్రింద పడి చనిపోయారు.

ఈ దుస్సంఘటన జరిగి నప్పుడు జోరున వర్షం కురుస్తోంది.

ఆలస్యం నివారణకు రైలు వేళల మార్పు

కేంద్రానికి విజ్ఞప్తి: శ్రీ అల్లూరి వివరణ

హైదరాబాదు, జులై 13: ఆంధ్రలో రైలువేళలు మార్చినందువల్ల, తరుచు రైళ్ళు ఆలస్యంగా నడుస్తున్నందున కలుగుతున్న ఇబ్బందులను గురించి రైల్వేఅధికారులకు రాష్ట్రప్రభుత్వం తెలియబరచిందని, పరిస్థితి మున్ముందు బాగుపడగలదని ఆశిస్తున్నామని మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు శాసనసభలో శ్రీయుతులు బి. శంకరయ్య, యం. శంకరరెడ్డి, స్వర్ణ వేమయ్యగారల సూచనకు సమాధానంగా చెప్పారు.

రాష్ట్రంలో రైళ్లు నడవటం చాలా ఆలస్యం అవుతోందని, ఒక్కసారి 24 గంటలుకూడా ఆలస్యమవుతోందని, ప్యాసింజరుబండ్లు రద్దుచేసి ఎక్స్‌ప్రెస్ రైళ్ళు వేసినందున మధ్యగ్రామాలవారికి చాలాఇబ్బందులు కలుగుతున్నవనీ, టపాలు, వార్తాపత్రికలు చేరటంలేదని శ్రీ శంకరయ్య అన్నారు. ప్రజాభిప్రాయాన్ని ప్రభుత్వం మన్నించటం లేదని, ఆంధ్రకు వేరే రైల్వేమండలం ఏర్పరచాలన్న విజ్ఞప్తిని తిరస్కరించారని చెప్పారు.

సభాపతి మాట్లాడుతూ ఇది కేంద్రానికి సంబంధించిన విషయమైనా, పబ్లిక్ వర్క్సుమంత్రి ఒకప్రకటన చేస్తారని తెలియజేశారు. శ్రీ అల్లూరి ఇలా అన్నారు:

"రైలు వేళలు తనవిభాగం మార్పు చేయాలని రాష్ట్రప్రభుత్వం సూచించింది. ప్రజలు, అధికారులు పడుతున్న ఇబ్బందులను రైల్వేశాఖకు తెలియజేశాం. రైళ్ళు ఆలస్యం కావటంవల్ల ఆయాస్టేషనులలో వెంటనే అందుకోవలసివున్న రైళ్ళు చాలా సందర్భాలలో దాటిపోతున్నవని కూడా దృష్టికి తెచ్చాం. టపాలు ఆలస్యమవుతున్న సంగతిని కూడా దృష్టికి తెచ్చాం. అంగువల్ల సరిగా సకాలానికి రైళ్లు నడిచేట్లు చూసి, ప్రయాణికుల ప్రజల ఇబ్బందులు తగ్గించ వలసిందిగా కోరాం. ఫలాహారశాలలు, త్రాగునీరు, దీపాలు, పంకాలు, మరుగుదొడ్లు, ప్లాట్‌ఫారం పరిశుభ్రత, మొదలగు అంశాలపై ప్రయాణికులు చేస్తున్న ఫిర్యాదులను ప్రభుత్వం పత్రికలలో చూసివున్నది."

"ఇదంతా, దృష్టిలోవుంచుకుని నేను రైల్వేమంత్రిని కలుసుకున్నాను. రైల్వే అధికారులకు తగు సలహా లివ్వాల్సిందిగా కోరాను. ఆ విధంగా రైల్వేమంత్రి మనపై అభ్యర్థంగల మూడు రైల్వేమండలాల పరిపాలకులకు సలహా లిస్తూ ఆంధ్రప్రభుత్వ కార్యదర్శిని కలుసుకోమని ఆదేశించారు. వారి ప్రతినిధులు కలుసుకుని జూన్ 16 వ చర్చించారు."

"పరిస్థితి ఇక బాగుపడుతుందని ఆశిస్తాను. రాష్ట్రప్రభుత్వం తగు శ్రద్ధ వహిస్తున్నట్లు సభవారికి నమ్మకం కలిగిందని భావిస్తాను."

సానుభూతి సమ్మె కూడా విఫలం

కలకత్తా, బొంబాయిలలో స్థితి

కలకత్తా, జులై 14: కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెకు సానుభూతిసూచనగా, సమ్మె చేయవలసిందని పశ్చిమ బెంగాల్ కార్మికసంఘాల సమన్వయ సంఘం చేసిన విజ్ఞప్తిమేరకు నేడు నగరంలో మామూలు జీవనానికి ఇబ్బంది కలిగింది.

కలకత్తా నగరంలోను, శివార్లలోని హౌరా, హుగ్లీ, భారక్‌పూర్, మొదలైన ప్రాంతాలలోను చేటి ఉదయం వాహనాలరాకపోకలునిలిచిపోయాయి. రోడ్లప్రక్కన ఉన్న దుకాణాలు, మార్కెట్లు మూసివేయబడ్డాయి. వీధులు దాదాపు నిర్మానుష్యంగా ఉన్నాయి.

అవాంతరపరిస్థితులను ఎదుర్కోగలిగేందుకు విస్తృతంగా పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశారు. ఆస్పత్రులు, అంబులెన్స్, అగ్నిప్రమాద నివారణ దళాలు, మంచినీటి సరఫరా, విద్యుచ్ఛక్తి సరఫరా, వార్తాపత్రికలు మొదలైన సంస్థలుమాత్రం మామూలుగానే పనిచేశాయి.

బొంబాయిలో పూర్తి హర్తాళ్

బొంబాయి, జులై 15: బొంబాయి రేవులో పూర్తిగాను, ఇంజనీరింగ్, రసాయనిక పరిశ్రమలలో పాక్షికంగాను నేడు సమ్మెజరిగింది. నగరపాలకసంఘం నిర్వహణలోని బస్సులు, ట్రాములు నిర్ణీత వేళలకు రాకపోకలు సాగిస్తున్నాయి. ఉదయం గం 10-30 లకు డిలిస్లీ రోడ్డులో దౌర్జన్య చర్యలకు దిగిన జన సమూహం, ఒక రెండతస్థుల బస్సుకు నిప్పు అంటించారు. అగ్నిప్రమాద నివారణదళం వెంటనే అక్కడకువచ్చి మంటలను ఆర్పివేసింది. పోలీసులు జన సమూహాన్ని చెదురగొట్టి 25 మందిని అరెస్టు చేశారు. బస్సులో కొంతభాగం తిరుగబడిపోయింది.

నగరంలోని వ్యాపారస్థులు, దుకాణాలు మామూలుగానే పనిచేశాయి. శివార్లకు వెళ్లే రైళ్లు సకాలంలోనే రాకపోకలు సాగించాయి.

అహమ్మదాబాదులో

అహమ్మదాబాదు, జులై 14: నగరంలో పరిస్థితి మామూలుగా ఉన్నది.

దాదాపు 1 లక్ష 20 వేలమంది కార్మికులు పనిచేసే వస్త్రాల మిల్లులు యథాప్రకారం పనిచేశాయి. ప్రభుత్వ [illegible] విద్యుచ్ఛక్తి కేంద్రం మామూలుగానే పనిచేశాయి.

సానుభూతి సమ్మె విజ్ఞప్తిని కార్మికులు "పూర్తిగా" నిర్లక్ష్యం చేశారని జాతీయ కార్మిక సంఘాల కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. వసవదా అన్నారు.

పెరంబూర్‌లో లాఠీ ఛార్జి

మద్రాసు, జులై 14: పెరంబూర్ రైలుపెట్టెల కార్ఖానా కార్మికులపై పోలీసులు లాఠీ ఛార్జి చేశారు. పోలీసులు వీరిని అరెస్టు చేయడానికి రాగా వీరు తిరుగబడ్డారు. ఈ 155 మంది కార్మికులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ వాన్‌లో తీసుకపోయారు.

సమ్మెలో పాల్గొన్న కార్మికులు కార్ఖానా గేటువద్ద నిల్చిన కార్మికులను పని లోకి పోవద్దని, సమ్మెలో పాల్గొనమని ప్రోత్సహిస్తున్నారు అని తెలుస్తోంది.

బొంబాయిలో కాల్పులు

బొంబాయి, జులై 14: దాదర్ బస్సుడిపోపై అదే పనిగా రాళ్ళు రువ్వడం ప్రారంభించిన ప్రజానమూహాలపై పోలీసులు నేడు కాల్పులు జరపవలసివచ్చింది. లాఠీఛార్జీ జరిపి ప్రయోజనం లేకపోయినందున ఇలా చేశారు.

పోలీసు కమిషనర్ శ్రీ ఆర్. యమ్. మహాదేవన్ చెప్పారు. 'లోకోవర్క్సు' పనిచేస్తున్న 40 మంది సమ్మెదారులను కూడా పోలీసులు అరెస్టు చేశారు.

ఈవేళ నగరంలో 211 మందిని అరెస్టు చేసినట్లు పోలీసు కమిషనర్ చెప్పారు. వీరిలో ఇంతవరకు అరెస్టయిన వారిసంఖ్య 522 కు పెరిగింది. వివిధ శాఖలలో అరెస్టయినవారి సంఖ్యా వివరాలు:- రైల్వేలు-410, తంతి- తపాలా శాఖ-52, ప్రభుత్వోద్యోగులుకాని కార్మిక నాయకులు-19, కేంద్రప్రభుత్వోద్యోగులుకాని వ్యక్తులు-22, టెలిఫోను-7, చిల్లరగా-12.

కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల్లో మొత్తంమీద యీవేళ నిన్నటికంటె ఎక్కువమంది వుద్యోగులు హాజరయ్యారని శ్రీ మహాదేవన్ తెల్పారు.

ఆయా కార్యాలయాల్లో హాజరయిన వారి శాతాలు పెద్ద పోస్టాఫీసు-79, కేంద్ర తంతి కార్యాలయం 88, యాంటీరోడ్డు పోస్టాఫీసు-60, పోస్టల్ ఆడిట్ 88 ఆర్. యం, యస్-16.

ఆదాయపుపన్ను కార్యాలయాలలో హాజరయిన ఉద్యోగులసంఖ్య తక్కువగానే వుంది.

"లోకోవర్క్సు" లోనూ, పెరంబూర్ "కోచ్ ఫాక్టరీ" లోనూ నిన్న చాలామంది కార్మికులు నిష్క్రమించారుకాని ఈవేళ ఉదయం పెక్కుమంది వచ్చారు.

నగరంలో ఏర్పాటుచేసిన బందోబస్తు చర్యలను వివరిస్తూ 24 గంటలూ తిరిగే గస్తీదళాలను పెట్టినట్లు శ్రీ మహాదేవన్ చెప్పారు. ఇందుకోసం పైరేటు యజమానులకుచెందిన 45 అద్దెకారులను, [illegible] తీసుకున్నారు.

హైదరాబాదులో కార్మికుల సమ్మె

హైదరాబాదు, జులై 14: ఆంధ్రప్రదేశ్ మజ్దూరు సంఘానికి అనుబంధంగావున్న పట్టణంలోని ట్రేడ్ యూనియన్‌లు నిన్న సాయంకాలం సమావేశమై జులై 16 వ తేదీ ఉదయం తొమ్మిది గంటలనుంచి ఎనిమిదిగంటలు వామమార్గపు సమ్మె చేయాలని నిర్ణయించారు. శ్రీ ఎస్. బి. గిరి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈసంఘాలు 500 మంది కార్మికులకు ప్రాతినిధ్యం వహిస్తున్నవి. విద్యుచ్ఛక్తి శాఖ కార్మిక సంఘం, పి. డబ్ల్యు. డి. వర్క్‌షాపు మజ్దూర్ సభ, హైదరాబాదు వాటర్‌వర్క్సు కార్మికసంఘం, ప్రభుత్వపుతోట మాలీల సంఘం, మలేరియా కార్మికుల సంఘం మజ్దూర్ సంఘం అధ్వర్యంలో వున్నాయి.

జంటనగరాల విలీనం

హైదరాబాదు, జులై 13: జంటనగరాల విలీనీకరణ ప్రతిపాదనను ఖండిస్తూ పౌరవాకుల సంఘం సికింద్రాబాదు శాఖ తీర్మానించింది. శ్రీ ఎం శంకరయ్య అధ్యక్షత వహించారు.

ఇది నగరపాలక సంఘ ఎన్నికలలో స్వల్ప మెజారిటీ లభించిన అధికార కాంగ్రెసు పక్షం మరి కొంత బలాన్ని కూడగట్టుకునేందుకు అనుసరించిన "దాడిదారి" మాత్రమేనని కనుక తగు హామీలు, గ్యారంటీలు ఇస్తేగాని ఇందుకు అంగీకరించ వద్దని సికిందరాబాదు ప్రజలను కోరింది.

తెలంగాణాలో తపాలా సౌకర్యాలు

వరంగల్లు, జులై 14: కరీంనగర్, ఖమ్మం, వరంగల్లు జిల్లాలలోని తపాలా ఆఫీసులన్నీ ఈనెల 12 నుంచి మామూలు గానే పనిచేస్తున్నట్లు వరంగల్లు డివిజన్ తంతి తపాలాశాఖ ప్రతినిధి ఒకరు తెలియజేశారు. సూపరింటెండెంటు శ్రీ గోపాల కృష్ణ నాయుడు తగిన అజ్మాయిషీ చేస్తున్నారు. అన్ని ఆఫీసులలోను ఎక్స్‌ప్రెస్ టెలిగ్రాములు మరి ఆర్డర్లు ఇన్సూర్ చేయని పార్సిల్స్‌లు తీసుకుంటున్నారని కూడా తెలుస్తున్నది. ఇలా చేయాలనే ఉత్తరువులు పైనుంచి వచ్చాయట. (స్వ. వి.)

ఆంధ్రపబ్లిక్ సర్వీస్‌కమిషన్

హైదరాబాదు, జులై 14: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసుకమీషన్ సభ్యత్వానికి శ్రీ ఎస్. వీలకంఠం గారి రాజీనామాను 1-7-1960 నుంచి ఆమోదించారు.

పాత్రుడుగారి 'బాలసంజీవిని' (Reg

శుక్రవారం 15 వ తేదీనుండి విడుదల
సెలెక్ట్—మద్రాస్
రోజూ 5 ఆటలు - మ॥ 2-15, సా॥ 6, రా॥ 9-45
తెంప్‌రావ్ వారి ప్రభాతండిమైన కౌటుంబిక చిత్రం



తండ్రి మనసు
(తెలుగు)
భానుమతి, నాగయ్య, తెంప్‌రావ్, రేలంగి, రీటా, పద్మినీప్రియదర్శిని.
—కుటుంబమంతా చూడదగిన చిత్రం—

అమెరికా దురాక్రమణ చేస్తే రష్యామద్దతుతో ప్రతిఘటిస్తాం

క్యూబా ప్రధాని శ్రీ కాస్ట్రో హెచ్చరిక

హవానా, జులై 1. యుద్ధం అంటూ వస్తే సమస్యను యేమాత్రం నిందించటానికి వీలేదు అంటూ క్యూబా ప్రధాని డాక్టర్ ఫిడెల్ కాస్ట్రో నేడు హెచ్చరించారు. ఈ సందర్భంలో ఎవరి నన్నా నిందించాల్సి వస్తే ఆకస్మికంగా మనకు బదివున్న అతి చిన్న శేషాన్ని నిందిస్తూ భయపెడుతున్న దురాక్రమదారులనే నిందించాలి. ఈ సందర్భంలో మా ప్రభుత్వానికి సర్వతోముఖసహాయాన్ని చేస్తామన్న రష్యా వారి త్యాగాన్ని అభినందిస్తున్నాను అంటూ క్యూబా ప్రధాని ప్రస్తావించారు.

క్యూబా యేవిధమైన దురాక్రమణనైనా నిగ్రహించగలదని "ఉత్తరాది కొలంబస్" అయిన అమెరికాను హెచ్చరిస్తున్నాను అని క్యూబా ప్రధాని అన్నారు.

క్యూబా ప్రధాని ప్రసంగం టెలివిజన్ మీద ప్రసారం చేయబడింది. ఎడమ ఊపిరితిత్తి దెబ్బతినటంమూలంగా ఆయన తనపడక పైనుండే ప్రసంగించారు. డాక్టరు అధికంగా మాట్లాడవొద్దని సలహా యిచ్చినా సాహృదయంలోని అనేక విషయాలను నలికితీసితీరాలి అంటూ 45 నిమిషాలపాటు ప్రసంగించారు. ఈ జబ్బు కారణంగా ఆయన నిన్న జరిగిన అమెరికా వ్యతిరేక ప్రదర్శనలలో పాల్గొనలేకపోయారు.

సోవియట్ రష్యా మనతో కలవలం మూలంగా మనం దురాక్రమణను ఇతోధికంగా నిరోధించగలం. ప్రపంచంఅంతా అమెరికాకు ఎదురుతిరుగుతున్నది అని హెచ్చరిస్తూ తన ప్రసంగాన్ని ముగించారు క్యూబా ప్రధాని.

అమెరికా వ్యతిరేక ప్రదర్శకుల సమావేశంలో ప్రసంగిస్తూ క్యూబా అధ్యక్షుడు ఓస్వాల్డో పంచదార విషయంలో అమెరికా కోటా కోతవలన వొచ్చిన కష్టాన్ని నివారించేందుకు క్యూబానుండి రష్యా 7,00,000 టన్నుల పంచదార కొంటానికి సిద్ధపడిందని అన్నారు.

భద్రతా మండలికి క్యూబా ఫిర్యాదు

న్యూయార్క్, జులై 11: అమెరికాతో క్రమక్రమంగా తగ్గిపోతున్న క్యూబాసంబంధాలను గురించి చర్చించటానికి భద్రతామండలి సమావేశంకావాలని క్యూబా కోరింది.

క్యూబా ప్రతినిధి ఒకరు పైవిషయాన్ని వెల్లడిస్తూ భద్రతామండలి అధ్యక్షుడికి క్యూబా విదేశాంగమంత్రి రాల్ రోవా యీ విషయంలో లేఖ వ్రాశారని చెప్పడంచారు కాని లేఖలోని అంశాలనుమాత్రం చెప్పటానికి నిరాకరించారు. క్యూబా లేఖప్రకారం సాయంత్రం నిరాయుధ ఔతాయని వారు అన్నారు. లేఖలో సమితి ప్రతినిధులు జుర్ బంట్ సమావేశంలో నేడు సమావేశం కావాలని కోరబడ్డారో లేదో తానుచెప్పలేనన్నారు.

క్యూబావిషయంలో నేడు అమెరికా అధ్యక్షులు శ్రీ ఐసెన్‌హోవర్ తివకార్య దర్శి క్రిస్టియన్ హెర్టర్‌తో లోడ్ ద్వీపంలోని న్యూపోర్టులో సమావేశమయ్యారు.

అమెరికాపై క్యూబా ఫిర్యాదు

చర్చకు వచ్చేసోమవారం భద్రతామండలి సమావేశం

ఐక్యరాజ్యసమితి, జులై 13: అమెరికా తనపై ఆర్థిక దురాక్రమణ జరుపుతున్నదని క్యూబా చేసిన ఫిర్యాదును గురించి చర్చించటానికి భద్రతామండలి వచ్చే సోమవారం సమావేశం కావాలోతున్నది.

అమెరికా క్యూబాను పజేపజీ బెదిరిస్తూ, ఆర్థికంగా పస్నుతూ, ప్రతీకారాలుచేస్తూ దురాక్రమణ చర్యలు జరుపుతూ హింసపెడుతున్నదనీ అంతర్జాతీయ శాంతిభద్రతలకు ప్రమాదం కలిగించగల ఈ విషమ పరిస్థితిని గురించి చర్చించటానికి భద్రతామండలి వెంటనే సమావేశం కావాలనీ క్యూబా విదేశాంగ మంత్రి నిన్న సమితిని ఒక లేఖద్వారా కోరారు.

హవానాలోని మిలకంపెనీ చమురు శుద్ధికర్మాగారాన్ని స్వాధీనం చేసుకొన్నందుకు తగుపరిహారం ఇవ్వాలని హోల్‌ండు క్యూబాను కోరింది.

హైదరాబాద్, జులై 12: ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి జులై 20 వ తేదీన అలీరీ వెడతారు. నగరం, వర్తమానకోట, సూర్యాపేట చూచుకొని 21 న తిరిగి వస్తారు.

ఆఫ్రికాలో మరి 3 దేశాలకు స్వాతంత్ర్యం

పారిస్, జులై 13: ఇంతవరకూ ఫ్రాన్సు ఆఫ్రికాలో వుండిన మామూలు ఆఫ్రికన్ రాజ్యాలలో నేడు స్వాతంత్ర్యోదయం అయింది.

కాంగో రిపబ్లిక్, మధ్య ఆఫ్రికా రిపబ్లిక్కు, చాడ్-ఈ మూడింటికీ స్వాతంత్ర్యంఇచ్చే ఒడంబడికలపై నిన్న రాత్రి ఫ్రెంచిప్రధాని శ్రీ మైకేల్ డెబ్రే ఇంట్లో సంతకాలు జరిగాయి.

కాంగో రిపబ్లిక్కు తరఫున శ్రీ అబీఫుల్ ఒర్ఫ్యోలూలో, మధ్యఆఫ్రికా రిపబ్లిక్కు తరఫున శ్రీ డేవిడ్ డాలో, చాడ్ తరఫున శ్రీ ఫ్రాంక్ కాయిస్ టాంబెల్ బాయీ ఈ ఒడంబడికలపై చేవ్రాళ్లు చేశారు. ఫ్రాన్సు తరఫున ప్రధాని చేవ్రాళ్లుచేశారు.

ఈ మూడు రాజ్యాలు దరిమిలా మధ్య ఆఫ్రికా రిపబ్లిక్కుల సమితిగా ఏర్పడటానికినిశ్చయించుకొన్నాయి. పశ్చిమ ఆఫ్రికాలోని ఐవరీ కోస్ట్, డాహోమీ, సెనెగల్, నైజర్, మౌరిటేనియా, అప్పర్ వోల్టా, నైగీరియా అనే ఆరు రాజ్యాలకూ త్వరలో స్వాతంత్ర్యాన్ని ఫ్రాన్సు నిన్నే ఇచ్చింది. ఈసందర్భంలో చేసుకొన్న ఒడంబడికలను ఆయా ప్రభుత్వాలు ఆమోదించినమీదట యీ రాజ్యాలు వచ్చేనెల ప్రారంభంలో స్వాతంత్ర్యాన్ని ప్రకటిస్తాయి.

ఇప్పటికే నైజీరియా అక్కడియర్ నేతృత్వంగా శిక్షణల్లో సంచరిస్తున్నారట.

అయితే కాంగో కటంగాల తీరా దానిని మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించాలని బెల్జియం ప్రభుత్వం ఆశిస్తోంది. ఇందుకు శ్రీ బుమంబాకూ కటంగా ప్రధాని శ్రీ షాంబేకీ మధ్య దూతగా వ్యవహరించేందుకు ఇదివరలో బెల్జియంకాంగో వ్యవహారాలమంత్రిగా వున్న వారిని నియోగించాలని అనుకొంటోందట. అయితే ఇప్పుడు కాంగో రాజధాని లియాపోల్డ్ విల్లోలో శిక్షణ

7 వ వారం
తమ్మునికోసం, కన్నతండ్రి కోసం,
స్వసుఖాన్ని త్యజించిన త్యాగశీల జీవితగాథ.

జగపతి వారి
అన్నపూర్ణ
దర్శకత్వం. వి. మధుసూదనరావు • నిర్మాత. రంగారావు, రాజేంద్రప్రసాద్
డిస్ట్రిబ్యూటర్స్ - ఆంధ్ర. వాటీ ఫిలింస్ • సీడెడ్. విజయా పిక్చర్స్ • నైజాం. శ్రీ వెంకటేశ్వర ఆర్టు పిక్చర్స్ • మైసూర్. శారదా మూవీస్

వేటపాలెంలో అడవుల సత్యాగ్రహం

46 మంది సోషలిస్టుల అరెస్టు

హైదరాబాద్, జులై 12: నిన్నటి నుండి ప్రారంభమైన అడవుల సత్యాగ్రహం సందర్భమున వేటపాలెంలో 46 మంది సోషలిస్టులను అరెస్టు చేశారు. భూమిలేని గిరిజనులు ప్రభుత్వ అడవులను ఆక్రమించుకున్నప్పుడు ఈ అరెస్టులు జరిగాయి.

పశ్చిమ గోదావరికి జాయంటు కలెక్టరు

హైదరాబాద్, జులై 12: జిల్లా కలెక్టరుకు పని భారం తగ్గించేనిమిత్తము ప్రభుత్వమువారు పశ్చిమ గోదావరి జిల్లాకు జాయంటు కలెక్టరును నియమించాలని నిశ్చయించారు.

సీనియర్ ఐ. ఎ. ఎస్. హోదా ఉద్యోగము ఈ జిల్లాలో సాంద్ర కృషి కార్యక్రమం ప్రారంభమైనప్పటినుండి అమల్లోకివచ్చి ప్రస్తుతానికి ఒక సంవత్సరంపాటు అమల్లో వుంటుంది.

ఆంధ్రప్రదేశమంతటా
నేడే విడుదల

సుఖీభవా వారి
భక్త శబరి
నిర్మాత... బి. ఆర్. నాయుడు. సంగీతం... పెండ్యాల. దర్శకత్వం... చిత్రపు నారాయణమూర్తి. B.A
డిస్ట్రిబ్యూటర్సు: ఆంధ్ర: శ్రీ కృష్ణా పిక్చర్స్, సీడెడ్: వసంతా పిక్చర్స్, నైజాం: సుందర్ పిక్చర్స్, మైసూర్: మహాశక్తి మూవీస్.

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambhaprasad. Phone: Madras 2544 & 21747; Hyderabad 5708.